వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శుక్రవారం, సెప్టెంబరు 15, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఈ నెల 18న కోర్టులకు సెలవు

హైదరాబాద్, సెప్టెంబర్ 14: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 18న రాష్ట్ర హైకోర్టుతోపాటు అన్ని న్యాయస్థానాలకు సెలవు ప్రకటిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 18న వినాయక చవితిని నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి ఆ రోజును పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. దీంతో 19న హైకోర్టు సహా అన్ని కోర్టులు యథావిధిగా విధులు నిర్వర్తించనున్నాయి. ఈ ఆదేశాలు రాష్ట్ర హైకోర్టు పరిపాలనా నియంత్రణలో పనిచేస్తున్న అన్ని కార్యాలయాలకు వర్తిస్తాయని రిజిస్ట్రార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# కవితకు ఈడీ నోటీసు!

**నేడు విచారణకు రావాలని ఆదేశం**

**రాష్ట్ర ఎన్నికలు సమీపించిన వేళ**

**ఢిల్లీ లిక్కర్ స్కామ్ దర్యాప్తులో దూకుడు**

**ఆర్నెల్ల విరామం తర్వాత మళ్లీ హడావుడి**

**పిళ్లై అప్రూవర్‌గా మారలేదంటున్న లాయర్**



తెలంగాణ శాసనసభ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ మళ్లీ ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కదలిక వచ్చింది. ఈ కేసులో అనుమానితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను మరోసారి విచారణకు రావాల్సిందిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తాజాగా నోటీసులు జారీ చేసింది. శుక్రవారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ ఏడాది మార్చి 11న ఒకసారి, ఆ తర్వాత అదే నెల 16, 20, 21 తేదీల్లో ఈడీ విచారణను కవిత ఎదుర్కొన్నారు. ఢిల్లీ ఈడీ కార్యాలయంలో ఆమెను మార్చిలో సుదీర్ఘంగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనయ కవితను జైలుకు పంపించబోతున్నామని అప్పట్లో రాష్ట్ర బీజేపీ నేతలు గంభీర ప్రకటనలు చేశారు. తర్వాత ఆర్నెల్లుగా ఢిల్లీ మద్యం కేసులో ఎలాంటి కదలికలు లేకపోవడం, దూకుడుగా ఉన్న బండి సంజయ్‌ను బీజేపీ అధ్యక్ష పదవి నుంచి మార్చడంతో కేసీఆర్‌తో బీజేపీకి రాజీ కుదిరిందని ఆ పార్టీలోనే గుసగుసలు మొదలయ్యాయి. అధికారపక్షం బీఆర్ఎసను ఢీకొనే విషయంలో కాంగ్రెసతో పోటాపోటీగా ఉన్న బీజేపీ గ్రాఫ్ ఆ తర్వాత అమాంతం పడిపోయింది. కార్యకర్తల్లో నీరసం ఆవహించింది. కవితను అరెస్టు చేస్తే కానీ తెలంగాణలో మళ్లీ పుంజుకోలేమనే అభిప్రాయాన్ని ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర నేతలు అధిష్ఠానానికి చెప్పారు. ఢిల్లీ నుంచి నియోజకవర్గాల పర్యటనకు వచ్చిన జాతీయ నాయకులకూ కార్యకర్తల నుంచి అంతే స్ట్రాంగ్‌గా ఫీడ్‌బ్యాక్ వచ్చింది. ఈ నేపథ్యంలోనే మరోసారి కవిత కేసులో కదలిక మొదలవడం గమనార్హం. కవిత, వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవ్, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి, వ్యాపారవేత్తలు అభిషేక్ బోయినపల్లి, అరుణ్ రామచంద్ర పిళ్లై సౌత్ గ్రూప్‌గా ఏర్పడి ఢిల్లీలో మద్యం వ్యాపారం చేశారని, మద్యం విధానాన్ని తమ వ్యాపారానికి అనుకూలంగా రూపొందించడానికి గాను ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలకు రూ.100 కోట్ల మేర ముడుపులు చెల్లించారని ఈడీ, సీబీఐ సంస్థలు ఆరోపిస్తున్నాయి. అయితే, సౌత్ గ్రూపులో సభ్యులుగా ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవ్, శరత్ చంద్రారెడ్డి ఈ కేసులో అప్రూవర్లుగా మారారు. కవిత

- మిగతా 2వ పేజీలో



# కలిసే బరిలోకి

## 2024 ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఉమ్మడిగానే పోటీ: పవన్

**నేటి నుంచే ఇరుపార్టీల ఐక్య కార్యాచరణ**

**మోదీ, అమిత్‌షాకూ తెలియజేస్తాం**

**బీజేపీ కూడా కలిసొస్తుందని భావిస్తున్నా**

**బాబు అరెస్టు ముమ్మాటికీ రాజకీయ ప్రతీకారమే**

**సైబరాబాద్ రూపశిల్పి జైల్లో ఉండడం బాధాకరం**

**రాయి వేసేటప్పుడు ఆలోచించుకోండి**

**వైసీపీ నాయకులందరికీ చెబుతున్నా**

**మీకు యుద్ధం కావాలంటే అదే ఇస్తాం**

**పోలీసులు బానిసత్వంతో ఉంటే ఎవరూ ఏమీ చేయలేరు**

**ప్రజలే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారు**

**ఇసుక, మైనింగ్, బెల్ట్‌షాపులు బయటకు తీసుకొస్తాం**

**ఆయన్ను లోపల పెట్టినప్పుడు మిమ్మల్ని ఎందుకు పెట్టం?**

**జగన్‌పై జనసేనాని ఫైర్.. జైలులో చంద్రబాబుతో ములాఖత్**

వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి వెళ్తాయని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. శుక్రవారం నుంచే ఉమ్మడి కార్యాచరణ ప్రారంభిస్తామన్నారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు కూడా తెలియజేస్తామని.. బీజేపీ సైతం తమతో కలిసి వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. టీడీపీ జాతీయ

- మిగతా 2లో

జగన్ మద్దతుదారులూ ఆలోచించుకోండి. నన్ను, చంద్రబాబును ఎంత ఆపినా మీకు ఇక ఆరు నెలలే. యుద్ధం కావాలంటే యుద్ధమే ఇస్తాం. సివిల్ వార్ కావాలంటే అదీ తప్పదు.

చంద్రబాబుకు జైలులో భద్రత చాలా కీలకం. నాకు ఎలాగూ భద్రత లేదు. నేను తెగించాను.. భద్రత అడగను.

రాజ్యాంగాన్ని, చట్టాలను ఉల్లంఘించిన వ్యక్తి అవినీతి ఆరోపణలు చేస్తుంటే బాధగా ఉంది. తాను బురదలో కూరుకుపోయి, ఆ బురదను అందరి మీదా వేస్తున్నాడు.

– పవన్ కల్యాణ్



## 9 ఏండ్లలో 4 లక్షల కోట్లు

**లైఫ్ సైన్సెస్‌లో తెలంగాణ సాధించిన పెట్టుబడులివి**

**ఇదే సమయంలో 25 లక్షల ఉద్యోగావకాశాల కల్పన**

**రెండు నగరాల మధ్య లైఫ్ సైన్సెస్ కారిడార్ అవసరం**

**సింజీన్ ఆర్ అండ్ డీ సెంటర్ ప్రారంభోత్సవంలో కేటీఆర్**

2

# మహిళా సంక్షేమానికి ఆపన్న 'హస్తం'

**నిరుపేద మహిళలకు నెలకు రూ.3వేలు..**

**ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల సాయం**

**రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్**

**తుక్కుగూడ సభలో సోనియా ప్రకటించే అవకాశం**

హైదరాబాద్, సెప్టెంబరు 14 : రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతులు సహా మహిళా సంక్షేమానికి కూడా పెద్దపీట వేసే దిశగా పథకాలను కాంగ్రెస్ పార్టీ రూపకల్పన చేస్తోంది. ఈ క్రమంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న మహిళలకు ప్రతి నెలా రూ.3 వేలు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం, రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్ వంటి హామీలను మేనిఫెస్టోలో ప్రకటించే అవకాశం ఉంది. ఈ మేరకు ఈనెల 17న తుక్కుగూడలో జరగనున్న బహిరంగ సభలో ప్రధానంగా ఐదు హామీలను సోనియా గాంధీ ప్రకటించనున్నారు. అయితే హామీల సంఖ్య పెరగనుందని, ఆమె.. ఏడు నుంచి తొమ్మిది హామీలను ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ హామీలన్నీ కూడా రైతులు, కౌలురైతులు, విద్యార్థుల సంక్షేమంతో పాటు ప్రధానంగా మహిళల సంక్షేమంపై ఉండనున్నట్లు తెలిసింది. 'ఇందిరమ్మ భరోసా' పేరుతో రైతులకు ఎకరాకు రూ.15వేల పెట్టుబడి సాయాన్ని ప్రకటించే అవకాశం ఉంది.

ప్రస్తుతం బీఆర్ఎస్ అందజేస్తున్న రైతుబంధు పథకం కౌలు రైతులకు వర్తించడం లేదు. అయితే తాము కౌలు రైతులకు



కూడా పెట్టుబడి సాయాన్ని అందజేస్తామని హస్తం పార్టీ హామీ ఇవ్వనుందని తెలిసింది. ఇక రుణమాఫీ కింద రూ.2లక్షల దాకా పంట రుణాన్ని మాఫీని హామీల్లో చేర్చనున్నట్లు తెలుస్తోంది. తాము అధికారంలోకొస్తే 'అభయ హస్తం' పేరుతో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేస్తామంటూ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ప్రకటించింది. ఈ పథకాన్ని కూడా సోనియా ప్రకటించనున్న గ్యారెంటీలలో చేర్చనున్నట్లు సమాచారం. అలాగే చేయూత పేరుతో రూ. 4 వేల పెన్షన్ స్కీమ్‌ను ఖమ్మం సభలో రాహుల్‌గాంధీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ స్కీమ్‌నూ సోనియా ప్రకటించే గ్యారెంటీల్లో చేర్చనున్నారు. బీసీ, మైనారిటీ వర్గాలను ఆకట్టుకునే గ్యారెంటీల ఎంపిక పైనా పరిశీలన జరుగుతోంది. శనివారం నాటికి మొత్తం ఎన్ని గ్యారెంటీలను ప్రకటించాలి.. ఏయే గ్యారెంటీలను చేర్చాలన్న దానిపై స్పష్టత వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**నియోజకవర్గాల వారీగా చార్జి షీట్లు!**

17న జయభేరి సభలో సోనియాగాంధీ ప్రకటించే హామీలను, బీఆర్ఎస్ ప్రభుత్వంపైన చార్జిషీట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాన్ని 18న రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో అధిష్ఠానం ఏక కాలంలో చేపడుతున్న సంగతి తెలిసిందే. సీడబ్ల్యూసీ విస్తృత సమావేశంలో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్య నాయకులు హైదరాబాద్‌కు వస్తున్నారు. వీరిలో 119 మంది ముఖ్యనాయకులు 17న రాత్రే తమకు కేటాయించిన నియోజకవర్గాలకు వెళ్లి ఆ రాత్రి బస చేస్తారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సోనియా ప్రకటించనున్న గ్యారెంటీ బ్రోచర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై రూపొందించిన చార్జిషీటునూ ఇవ్వనున్నారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ నేతృత్వంలో ఏర్పాటైన చార్జిషీట్ కమిటీ.. గురువారం గాంధీభవన్‌లో సమావేశమై ఈ చార్జిషీటులో ఇంకా చేర్చాల్సిన అంశాలైన సమీక్ష జరిపింది. మైనార్టీలు, దళితులు, తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమల్లో వైఫల్యం, అవినీతి అంశాలనూ చేర్చాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అలాగే నియోజకవర్గ స్థాయి చార్జిషీట్లనూ రూపొందించి.. 18న కార్యక్రమంలో ఆ చార్జిషీట్లనూ పంచాలని నిర్ణయించారు.

## ఎట్టకేలకు ఆర్‌టిసి బిల్లుకు గవర్నర్ ఓకే

### గవర్నర్‌కు ఉద్యోగుల శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎసఆర్టీసీ) ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులయ్యారు! ఈ మేరకు అసెంబ్లీ ఆమోదించిన 'టీఎసఆర్టీసీ-2023' బిల్లుపై గవర్నర్ తమిళిసై ఆమోద ముద్ర వేశారు. వాస్తవానికి ఈ బిల్లును నెల క్రితమే రాజ్ భవన్‌కు చేరినా, బిల్లులోని కొన్ని అంశాలపై గవర్నర్ సందేహాలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని వివరణ కోరారు. న్యాయశాఖ పరిశీలన అనంతరం బిల్లులోని అంశాలపై ప్రభుత్వం ఇచ్చిన వివరణతో గవర్నర్ సానుకూలంగా స్పందించి బిల్లును ఆమోదించారు. ఫలితంగా ఆర్టీసీలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు, కార్మికులు మొత్తంగా 43,373 మంది ప్రభుత్వ ఉద్యోగులుగా మారిపోయారు.





## 'బేబి' దర్శకుడు రాజేశ్‌కు నోటీసు

### హైదరాబాద్ డ్రగ్స్ కేసుకు టాలీవుడ్‌తో లింక్

**ఆ చిట్టాలో నిర్మాత రవి ఉప్పలపాటి, దర్శకుడు సుశాంత్‌రెడ్డి, నవదీప్**

**ఫోన్లు స్విచాఫ్ చేసి.. పరారీలో పలువురు**

**వెంకటరత్నారెడ్డి ఖాతాలో 5.50 కోట్లు ఫ్రీజ్**



## కిషన్‌రెడ్డి దీక్షకు కేసీఆర్ భయపడ్డారు: జావడేకర్

-2లో

మేం ధర్నా చేస్తే.. కేసీఆర్‌కు ఇబ్బందేమిటి?.. అధికారంలోకి రాగానే ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తాం

# అభివృద్ధి అంటేనే సిఎం కెసిఆర్

కామారెడ్డి,,సెప్టెంబర్14: సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత జరిగిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సీఎం నాయకత్వంలో రాష్ట్రమంతటా అద్భుతాలు జరిగాయని వెల్లడించారు. కామారెడ్డి పర్యటనలో ఉన్న తలసాని మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరెంట్, సాగునీరు, తాగునీరు మెరుగుపడ్డాయని చెప్పారు. మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాలు పెరిగాయన్నారు. గ్రామీణ వ్యవస్థ, కులసంఘాలను బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క అవకాశం ఇవ్వండి అని అడుగుతుంది.. స్వతంత్రం వచ్చిన తర్వాత పాలించింది వారే కదా.. అప్పుడు సాధ్యం కానీ అభివృద్ధి ఇప్పుడు సాధ్యమవుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణ పండుగలు విశ్వవ్యాప్తంగా జరుపుకునే విధంగా మారాయని వెల్లడించారు. కామారెడ్డి నియోజికవర్గం నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేయడం కామారెడ్డి ప్రజల అదృష్టమని, అత్యధిక మెజార్టీతో గెలిపించి కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు చరిత్ర సృష్టించాలన్నారు. కేసీఆర్ స్వయాన పోటీ చేయడంతో కామారెడ్డి నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందనుందని వెల్లడించారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఓ పార్టీ ప్రజల మధ్య గొడవలు పెంచుతుందని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా కర్ణాటక మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ఒక్కటి కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. 45, 50 ఏండ్లు పాలించి ఏమీచేయని కాంగ్రెస్ మళ్లీ ఒక అవకాశం ఇవ్వమంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమలుకాని హామీలు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. మతాల పేరు చెప్పుకునే ప్రభుత్వం కేంద్రంలో ఉందన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో రూ. 100 కోట్లతో కామారెడ్డి పట్టణంలో అభివృద్ధి జరిగిందని మంత్రి అన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఆ తర్వాత కూడా మరింత అభివృద్ధి కొనసాగుతుందని చెప్పారు. ప్రజల అవసరాలు, జీవన ప్రమాణాలు పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం ఎంత చేస్తుందో మనం చూస్తున్నామని తెలిపారు. భారత దేశంలో ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయడం వల్ల వచ్చే 3, 4 ఏండ్లలో కామారెడ్డి రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కోసం తెలంగాణ ప్రభుత్వం పాటు పడుతుందని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో అద్భుతమైన, ఊహకందని మెజారిటీని ప్రజలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## 'బేబి' దర్శకుడు రాజేశ్‌కు నోటీసు

**మాజీ ఎంపీ విఠల్‌రావు కుమారుడి అరెస్టు**

**ముగ్గురు నైజీరియన్లకూ బేడీలు.. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడి**

ఇటీవల విడుదలై సూపర్ హిట్ అని పేరుతెచ్చుకున్న బేబీ సినిమాలో డ్రగ్స్ వినియోగాన్ని ప్రోత్సహించేలా కొన్ని సీన్లు ఉండడంపై ఆ చిత్ర దర్శకుడు నీలం సాయి రాజేశ్‌కు అడ్వయిజరీ నోటీసు జారీ చేసినట్లు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. సినిమాలు రూపొందించేవారు సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. బేబీ సినిమాలో డ్రగ్స్‌ను ఎలా వినియోగించాలో కొన్ని సన్నివేశాల్లో పేర్కొన్నారని, మాదాపూర్ ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న రేవ్ పార్టీలో బేబీ సినిమాలో మాదిరి సన్నివేశాలు ఉన్నాయని వివరించారు. డ్రగ్స్‌ను ప్రోత్సహించేలా సీన్‌లను చిత్రీకరించవద్దని ఆయన హితవుపలికారు. హైదరాబాద్ డ్రగ్స్ కేసుకు టాలీవుడ్‌తో సంబంధాలున్నాయని చెప్పిన సీపీ.. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఇటీవల అరెస్టయిన సినీ నిర్మాత వెంకటరత్నారెడ్డి టాలీవుడ్‌లో పలువురికి డ్రగ్స్ సరఫరా చేసేవాడని గుర్తించామని తెలిపారు. వెంకటరత్నారెడ్డి, మురళి, బాలాజీలు బెంగళూరులో ఉంటున్న నైజీరియన్ల వద్ద కొకైన్, ఎండీఎంఏ వంటి డ్రగ్స్ కొనుగోలు చేసేవారని, పార్టీలు ఏర్పాటు చేసి, కస్టమర్లకు మాదకద్రవ్యాలను విక్రయించేవారని వివరించారు. వీరి కస్టమర్ల జాబితాలో 18 మంది ఉన్నట్లు తెలిపారు. వెంకటరత్నారెడ్డికి డ్రగ్స్‌ను విక్రయించే నైజీరియన్లు అమోబి చుక్వాడిముంగోల్, ఇక్బారే మైఖేల్, థామస్ అనాఘూకలును అరెస్టు చేశామన్నారు. వీరంతా బిజినెస్, మెడికల్ వీసాలపై భారత్‌కు వచ్చి, వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉంటున్నారని చెప్పారు. వీరిపై పలు నగరాల్లో కేసులున్నట్లు తెలిపారు. వీరు నైజీరియన్ వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసి, డ్రగ్స్ కేసుల్లో పట్టుబడిన నైజీరిన్లకు బెయిల్ ఇప్పిస్తుంటారని పేర్కొన్నారు. వెంకటరత్నారెడ్డికి డ్రగ్స్ విక్రయించేవారిలో మరికొందరు నైజీరియన్లున్నారని, వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు. తాజాగా అరెస్టయిన నైజీరియన్లు కూడా డ్రగ్స్‌ను సేవిస్తారని, వారికి నిర్వహించిన డోప్ టెస్ట్‌లో తేలిందని వెల్లడించారు. "ఇదే కేసులో.. కొకైన్ సేవిస్తుండగా మాజీ ఎంపీ విఠల్‌రావు కుమారుడు, జూబ్లీహిల్స్‌కు చెందిన దేవరకొండ సురేశ్‌ను అదుపులోకి తీసుకున్నాం. కొల్లి రామ్‌చంద్, మణికొండకు చెందిన కారుపాటి ప్రదీప్, సినీ దర్శకుడు సుశాంత్‌రెడ్డి, గుంటూరుకు చెందిన పగుల్ల శ్రీకర్ కృష్ణ ప్రణీత్ అలియాస్ ప్రణీత్‌లు వెంకటరత్నారెడ్డి, బాలాజీ నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసి, ఇతరులకు విక్రయిస్తున్నట్లు గుర్తించాం. వారిపైనా చర్యలు తీసుకుంటాం. నగరంలో కొన్ని పబ్స్ డ్రగ్స్‌కు అడ్డాలుగా మారాయి. వాటిపైనా చర్యలు తప్పవు" అని సీపీ హెచ్చరించారు.

## ఆ నవదీప్ నేను కాదు : సినీ నటుడు నవదీప్

(మొదటి పేజీ తరువాయి)

సీవీ ఆనంద్ ప్రెస్‌మీట్ నేపథ్యంలో సినీ నటుడు నవ్‌దీప్ స్పందించారు. పోలీసులు ప్రస్తావించిన నవ్‌దీప్ తాను ఒకటి కాదని వివరించారు. తాను ఫోన్ స్విచాఫ్ చేసి, ఎక్కడికీ పారిపోలేదని, ఓ సినిమా ప్రమోషన్ నిమిత్తం హైదరాబాద్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. డ్రగ్స్ కేసులో తనకెలాంటి నోటీసులు రాలేదని, ఎవరూ ఫోన్ చేయలేదని, అవన్నీ ఊహాగానాలే అని తేల్చి చెప్పారు. "ఆ నవదీప్ నేను కాదు.. ముందు క్లారిటీ తెచ్చుకోండి" అంటూ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కాగా.. తనకు వచ్చిన అడ్వయిజరీ నోటీసుపై బేబీ సినిమా దర్శకుడు సాయి రాజేశ్ స్పందించారు. "యువతలో జాయింట్, వీడ్ ట్రెండ్ ఎక్కువగా ఉంది. ఒక్కసారి డ్రగ్స్ వలలోకెళ్తే బయటకు రావడం కష్టం. మంచి స్నేహితుల్ని సంపాదించుకోవాలనే సందేశంతో.. చెడు స్నేహాలు చేస్తే ఎలాంటి పరిణామాలు సంభవిస్తాయో బేబీ సినిమాలో మేం చూపించాం" అని ఆయన వివరించారు.

## 9 ఏండ్లలో 4 లక్షల కోట్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 14: లైఫ్ సైన్సెస్ రంగంలో గత 9 ఏండ్లలో తెలంగాణ రాష్ట్రం దాదాపు రూ.4 లక్షల కోట్ల (50 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే తారకరామారావు అన్నారు. ఈ రంగంలో తెలంగాణ జాతీయ సగటుకు మించి పురోగతి సాధిస్తున్నదని చెప్పారు. గత తొమ్మిదేండ్లలో ఈ రంగంలో 25 లక్షల ఉద్యోగాలు సృష్టించామని తెలిపారు. 2030 నాటికి 250 బిలియన్ డాలర్ల పెట్టుబడులు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని వెల్లడించారు. గురువారం శామీర్‌పేటలోని జీనోమ్ వ్యాలీలో జరిగిన సింజీన్ ఆర్ అండ్ డీ క్యాంపస్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ వంటి విభిన్న రంగాల్లో బెంగుళూరు, హైదరాబాద్ నగరాలు దూసుకుపోతున్నాయని, ఈ రెండు నగరాల మధ్య లైఫ్ సైన్సెస్ కారిడార్ అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన జీనోమ్ వ్యాలీ కేంద్రంగా లైఫ్ సైన్సెస్ రంగంలో జాతీయ సగటు కంటే 23 శాతం అధిక వృద్ధిని నమోదు చేసుకున్నామని వివరించారు. రూ. 800 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సింజీన్ సంస్థ హైదరాబాద్‌ను ఎంపిక చేసుకోవడం అభినందనీయమని అన్నారు.

# కలిసే బరిలోకి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి లోకేశ్‌తోపాటు ఆయన గురువారం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును కలిశారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. సైబరాబాద్ రూపశిల్పి జైల్లో ఉండాల్సి రావడంపై ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం అదే గేటు ఎదురుగా జనసేనాని మీడియాతో మాట్లాడారు. ఈ ములాఖత్ ఏపీకి చాలా కీలకమైందని చెప్పారు. చంద్రబాబు అరెస్టును సంపూర్ణంగా ఖండిస్తున్నానని.. అలా చెప్పి తాను వెళ్లిపోవడం లేదని అన్నారు. ఉభయులం కలిసి వెళ్లాలని ఈ రోజే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 'ఇది చంద్రబాబు, నా భవిష్యత్‌కు సంబంధించింది కాదు. రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించిన అంశం. మాతో బీజేపీ కలిసి వస్తుందని ఆశిస్తున్నాం. సమష్టిగా ఎదుర్కోవలసిన సమయం ఆసన్నమైంది. ఇప్పటివరకూ మా పార్టీ కార్యవర్గానికి, సభ్యులందరికీ ఏమీ చెప్పలేదు. ఏ నిర్ణయమూ తీసుకోలేదు. పొత్తు ఉంటే మంచిదని మాత్రమే చెబుతూ వచ్చాను. కానీ ఇవాళ నిర్ణయం తీసుకున్నాను. టీడీపీ, జనసేన వచ్చే ఎన్నికల్లో కలిసే వెళ్తాయి' అని స్పష్టంచేశారు. సింహం సింగిల్‌గా పోటీచేస్తుందని వైసీపీ అంటోందని ప్రస్తావించగా.. 'సింహం జంతువు కదా.. కాబట్టి వైసీపీ వాళ్లను సింగిల్‌గానే రమ్మనండి. మేం మనుషులం కాబట్టి కలిసే వెళ్తాం' అని బదులిచ్చారు. చంద్రబాబు అరెస్టు ముమ్మాటికీ రాజకీయ ప్రతీకారం.. కక్షసాధింపేనన్నారు. 'ఇంత అనుభవం ఉన్న వ్యక్తి.. బిల్ గేట్స్, బిల్ క్లింటన్ వంటివారిని రాష్ట్రానికి తీసుకొచ్చి.. సైబరాబాద్ వంటి సిటీకి రూపకల్పన చేసిన వ్యక్తి.. ఇవాళ రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉండాల్సి రావడం నిజంగా బాధాకరం. దౌర్జన్యాలు చేసేవాడికి 151 సీట్లు ఇచ్చాం. చంద్రబాబు నేరస్థుడు కాదు... జగనే ఆర్థిక నేరస్థుడు' అని విరుచుకుపడ్డారు. ఇంకా ఏమన్నారంటే..

### ఐక్య కార్యాచరణ..

శుక్రవారం నుంచే జనసేన, టీడీపీ ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్తాయి. లోకేశ్ వారి కమిటీలను ఏర్పాటుచేస్తారు. మేం మా కమిటీలను ఏర్పాటుచేస్తాం. ఐక్యకార్యాచరణ రూపొందిస్తాం. మేం కలిసి పోటీచేసే విషయాన్ని మోదీ, అమిత్‌షాకు కూడా తెలియజేస్తాం. ప్రస్తుతం ఐక్యంగా ఏం చేయాలో ఆలోచిస్తాం. ఏవిధంగా పోటీచేయాలో తర్వాత నిర్ణయిస్తాం. విజన్-2020 అని చంద్రబాబు చెప్పినప్పుడు చాలామందికి అర్థం కాలేదు. ఈరోజు మాదాపూర్‌కు మనం వెళ్తే ఎన్ని లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నారు..? అన్ని లక్షల కోట్ల టర్నోవర్ ఉన్న ఓ కొత్త సిటీని క్రియేట్ చేసిన వ్యక్తి చంద్రబాబు. ఆయనతో నాకు విభేదాలు ఉండవచ్చు. అభిప్రాయ భేదాలు ఉండవచ్చు. పాలసీ పరంగా విభేదించవచ్చు. కానీ ఆయన అనుభవాన్ని, శక్తి సామర్థ్యాలను ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదు. ఆ రోజు కూడా నేను విభేదించింది కేవలం ప్రత్యేక హోదాకు బదులు స్పెషల్ ప్యాకేజీ తీసుకోవడాన్నే.

### ఈ పరిస్థితి సృష్టించింది జగనే!

మేం రాజకీయపరంగా ఇలా వచ్చి కలిసే అవకాశం, సందర్భం సృష్టించింది జగనే! నేను ఓట్లు చీలనివ్వననే మాట అనడానికి కూడా నీవే కారణం జగన్. నీకు ఇంకా ఆరు నెలలే ఉంది. ఏ ఒక్కరినీ వదలం. ఇసుక, మైనింగ్, బెల్ట్‌షాపులతో సహా అన్నీ బయటకు తీసుకొస్తాం. మాజీ సీఎంనే మీరు జైలులో పెట్టినప్పుడు మిమ్మల్నీ మేమెందుకు పెట్టం?

### అధికారులను బాధ్యులను చేయరేం?

నిర్ణయాలు తీసుకున్న తర్వాత వాటి అమలులో తప్పొప్పులను చూడాల్సింది అధికారులు. స్కిల్ కేసులో అధికారులను ఎందుకు బాధ్యులను చేయలేదు? ఇలా అకారణంగా అరెస్టులు చేస్తే ఏ సీఎం కూడా ఫైళ్లపై సంతకాలు చేయరు. నిజంగా అక్రమాలు జరిగితే ఈడీ కదా విచారించాలి! అలాంటిది రాష్ట్రప్రభుత్వమే ఇలా చేయడం ఎంతవరకూ సమంజసం? ఈ రోజు చంద్రబాబుపై అభియోగాలు మోపిన జగన్.. ఏమైనా మహానుభావుడా? లాల్‌బహదూర్ శాస్త్రా.. వాజపేయిగారా..? పెద్దఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడి జైలులో ఉన్న వ్యక్తి. ఈరోజుకూ ఈడీ కేసులు ఉన్నాయి. దేశం దాటి పోవాలంటే కోర్టు అనుమతి తీసుకుని వెళ్లాలి. అన్నిటినీ మించి ఆయన చేసేవన్నీ రాజ్యాంగ ఉల్లంఘనలు. పీపీఏల నుంచి నిబ?ంధనలు వేటినీ ఖాతరు చేయని వ్యక్తి. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చాడా..? పోనీ ఇతడి పాలనేమైనా బాగుందా? రాష్ట్రంలో అ?భివృద్ధి ఏమైనా జరిగిందా? ఉద్యోగ, ఉపాధి కల్పన చేశాడా? సీపీఎస్ రద్దు చేస్తానన్నాడు.. చేశాడా? సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నాడు.. నిషేధించాడా? 2.3 లక్షల ఉద్యోగాలు ఇస్తానన్నాడు.. ఇచ్చాడా? ఏదీ లేదు. ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదు. అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నాడు. మద్యంలో మూడో వంతు వాటా వాళ్ల పాకెట్‌లోకి వెళ్లిపోతోంది.. డిజిటల్ పేమెంట్స్ లేవు. అంతా క్యాషే ఇవ్వాలి. వైసీపీ పాలన భరించలేకే వైసీపీ వ్యతిరేక ఓటును చీలనివ్వనని 2021లో చెప్పాను. 30 ఏళ్లు అధికారంలో ఉంటామని కలగన్న వ్యక్తి.. చాలా బాధ్యతగా వ్యవహరించి ఉంటే అసలీ రోజు నేను ఇలా నిలబడాల్సిన అవసరం వచ్చి ఉండేది కాదు. నాలాంటివారు బయటకు రావాలంటే 2వేల మంది పోలీసులను పెట్టి తెలంగాణ బోర్డర్‌లో ఆపేసే దమ్ము, ధైర్యం నీకున్నాయంటే.. ఇక సగటు మనిషిని బతకిస్తావా?

### బోనెక్కిస్తాం..

కోనసీమలో నేను వారాహి పర్యటనలో ఉన్నప్పుడు 2 వేల మంది క్రిమినల్స్‌ను జగన్ పంపించాడు. మా గుంపులో జొరబడి అరాచకం చేస్తే.. యూదులు హిట్లర్ నాజీ ఆర్మీ వెంటపడి ఏవిధంగా చట్టం ముందుకు తీసుకొచ్చి బోనెక్కించారో.. వైసీపీ అరాచకాలకు మద్దతు తెలిపేవారిని కూడా అలాగే లాక్కొస్తాం. రాయి వేసేటప్పుడు మీరు ఆలోచించుకోండి. వైసీపీ నాయకులందరికీ చెబుతున్నా. ఏ ఒక్కరినీ వదలం. ఇవాళ చంద్రబాబుకు వర్తించిందే డీజీపీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇతర అధికారులకూ వర్తిస్తుంది. ఇది అధికారులందరూ గుర్తుంచుకోవాలి. 20 ఏళ్ల కిందట జరిగిన అక్రమాలను కూడా తిరగదోడొచ్చు. జగన్ సొంత తల్లి, చెల్లిని బయటకు పంపాడు. బాబాయిని చంపిన వ్యక్తిని వెనకేసుకొచ్చాడు. ఆయన్ను అధికారులు నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్లే!

### బాబు భద్రత కీలకం

చంద్రబాబుకు జైలులో భద్రత చాలా కీలకం. నాకు ఎలాగూ భద్రత లేదు. నేను తెగించాను.. అడగను. గత ంలో చంద్రబాబు చాలా సమస్యలు ఎదుర్కొన్న వ్యక్తి. అందుకే ఆయనకు భద్రత కావాలి. దీనిని మోదీ, అమిషా దృష్టికి తీసుకెళ్తా. చంద్రబాబు అరెస్టు వెనుక బీజేపీ కుట్ర ఉందనే విషయాన్ని నేను నమ్మడం లేదు. ప్రతి అంశంపైనా బీజేపీ పెద్దలు స్పందించాలనడం కరెక్టు కాదు. మోదీ పిలిస్తేనే చాలాసార్లు ఆయన వద్దకు వెళ్లాను. కానీ జగన్ గురించి ఒక్క విషయం కూడా చెప్పలేదు. ఎందుకంటే మోదీకి అంతా తెలుసు. ఆయనకున్న యంత్రాంగం ద్వారా అన్నీ తెలుసుకుంటారు. రాష్ట్రంలో జరిగేవన్నీ ఆయనకు తెలుసు.

### విడివిడిగా పోటీచేస్తే..

వైసీపీ దౌర్జన్యాలు, అరాచకాలు, అడ్డగోలు దోపిడీని ఎదుర్కోవాలంటే విడివిడిగా పోటీ చేస్తే పనిచేయదు. వైసీపీ అరాచక పాలనను అంతమొందించాలంటే తెలుగుదేశం, జనసేన, ఎన్‌డీఏ కలిసి వెళ్లాలనేది నా కోరిక. అదే విషయం కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర నాయకత్వానికి పదేపదే చెబుతూ వచ్చాను. వారే నిర్ణయం తీసుకుంటారో నాకు తెలియదు. చాలా పాజిటివ్ నిర్ణయం తీసుకుంటారని అనుకుంటున్నాను.

### ఎక్కడెక్కడ పోటీచేయాలో వాళ్లు చెబుతారా?

175 సీట్లలో ఒంటరిగా పోటీచేస్తామని జనసేన చెప్పాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. వైసీపీని ఎలా నడపాలో మేం చెబుతున్నామా? పులివెందుల కాదు.. అమలాపురంలోనో, రాజమహేంద్రవరం రూరల్‌లోనో పోటీ చేయమని జగన్‌ను అడుగుతున్నామా? ఎన్ని సీట్లలో పోటీ చేయాలో వాళ్లు మాకు చెబుతారా? చంద్రబాబు, నేను మీడియాతో మాట్లాడుతూనే ఉన్నాం మరి సీఎం జగన్‌ను.. సాక్షి వాళ్లను అడుగుతారా ప్రెస్‌మీట్ పెట్టండని!

### వైసీపీ అరాచకాలపై కేసులేవీ?

వివేకానందరెడ్డి హత్య జరిగితే అన్ని వేళ్లూ జగన్ ఇంటివైపే చూపించాయి. కానీ ఇంతవరకూ ఒక్కరంటే ఒక్క అపరాధిని కూడా అరెస్టు చేయలేదు. వైసీపీ నేతలు అడ్డగోలుగా హత్యలు, అరాచకాలు చేస్తుంటే కేసులు పెట్టడం లేదు. గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దొరికితే దాని మూలాలు విజయవాడలోని కంపెనీలో ఉన్నాయని తేలితే ఒక్కరిని కూడా ఈరోజూ వరకూ పట్టుకోలేదు. అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్రం నాశనమైపోతుంది. ఈ రోజు చంద్రబాబుకు జరిగిందని కాదు.. ఇవాళ ప్రతి ఊరిలో, ప్రతి మూలా గొడవలు ఉన్నాయి. ఉదాహరణకు వైసీపీ వాళ్లు నన్ను బూతులు తిడితే విశాఖలో మావాళ్లు బయటకు వచ్చి నిరసన తెలిపితే.. వాళ్లపైనా హత్యాయత్నం కేసు పెట్టారు.

# కవితకు ఈడీ నోటీసు!

(మొదటి పేజీ తరువాయి)

బినామీగా చెబుతున్న అరుణ్ రామచంద్ర పిళ్లై కూడా అప్రూవర్‌గా మారారని అంటున్నారు. కానీ, అలాంటిదేమీ లేదని పిళ్లై తరఫు న్యాయవాది ప్రకటించారు. సీఆర్‌పీసీ 164 సెక్షన్ కింద పిళ్లై ఎలాంటి వాంగ్మూలం ఇవ్వలేదని, ఆ సెక్షన్ కింద వాంగ్మూలం ఇస్తేనే అప్రూవర్‌గా మారినట్లని న్యాయవాది చెబుతున్నారు. అయితే, ఈ నలుగురు ఇచ్చిన కీలక సమాచారం ఆధారంగా కవితను ఈడీ అధికారులు విచారించే అవకాశముంది. ఢిల్లీలో మద్యం వ్యాపారం చేసిన ఇండో స్పిరిట్స్ సంస్థలో కవిత తరఫున అభిషేక్ బోయినపల్లి, అరుణ్ పిళ్లై ప్రాతినిధ్యం వహించారు. ఆ సంస్థలో అరుణ్ పిళ్లైకి ఉన్న వాటాలు కవితవేనని ఈడీ చెబుతోంది. మద్యం విధానం రూపకల్పన సమయంలో ఢిల్లీ ఒబెరాయి హోటల్‌లో జరిగిన సమావేశంలో అరుణ్ పిళ్లై, కవిత పాల్గొన్నారు. హైదరాబాద్ లోనూ సౌత్ గ్రూపు సభ్యుల సమావేశం జరిగినట్లు ఈడీ ఇప్పటికే ఆధారాలు సేకరించింది. అప్రూవర్లుగా మారిన వారు కవితకు సంబంధించి కీలక సమాచారం ఇచ్చినందునే తాజాగా కవితను ప్రశ్నించాలని ఈడీ నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. వారు ఇచ్చిన వాంగ్మూలాలను, ఈడీ సేకరించిన ఆధారాలను కవిత ముందుంచి అధికారులు ప్రశ్నించే అవకాశముంది.

### ఫోన్ డేటా కీలకం

గతంలో కవిత వాడిన ఫోన్లలో నుంచి రిట్రీవ్ చేసిన డేటా దర్యాప్తులో కీలకం కానుందని అధికారులు అంటున్నారు. ఈ ఏడాది మార్చిలో నాలుగు రోజుల పాటు కవితను విచారించిన ఈడీ ఆమె గతంలో వాడిన 11 ఫోన్లను స్వాధీనం చేసుకుంది. ఆ ఫోన్ల నుంచి కీలక డేటాను రిట్రీవ్ చేసినట్లు తెలిసింది. వాటిలో నుంచి ఆయా యాప్‌ల ద్వారా చేసిన చాటింగ్స్‌ను, డాక్యుమెంట్లను ఈడీ వెలికితీసి విశ్లేషించినట్లు సమాచారం. ఆ డేటాను కూడా కవిత ముందుంచి ప్రశ్నించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కేసులో తొలి నుంచి డిజిటల్ ప్రూఫ్స్‌పై ఆధారపడి ఈడీ దర్యాప్తు సాగిస్తోంది. ఈ కేసులో నిందితుడు, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాతో పాటు పలువురు ఫోన్లను ధ్వంసం చేశారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. కాబట్టి ఫోన్లలోని డేటా కీలకంకానుంది.

# కిషన్‌రెడ్డి దీక్షకు కేసీఆర్ భయపడ్డారు: జావడేకర్

**బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒవైసీ గురువు: కిషన్‌రెడ్డి**

కల్వకుంట్ల కుటుంబానికి చుక్కలు చూపించే కార్యక్రమాలు చాలా ఉన్నాయని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి, కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జావడేకర్ అన్నారు. ఇప్పటికే వివిధ సందర్భాల్లో కేసీఆర్‌కు బీజేపీ సత్తా చూపించిందని చెప్పారు. కిషన్‌రెడ్డి దీక్షకు కేసీఆర్ భయపడ్డారని, అందుకే దీక్షను భగ్నం చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. నిరుద్యోగులను బీఆర్ఎస్ సర్కారు దగా చేస్తోందని ఆరోపిస్తూ బుధవారం నిరాహార దీక్ష చేపట్టిన కిషన్‌రెడ్డికి.. జావడేకర్ నిమ్మరసం ఇచ్చి నిరసనను విరమింపజేశారు. ఈ సందర్భంగా గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జావడేకర్ మాట్లాడారు. తెలంగాణ యువతను కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. పోలీసుల సాయంతో కేసీఆర్ ప్రజా ఉద్యమాలను అణచివేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు.

"ధర్నాచౌక్‌లో మేం శాంతియుతంగా ధర్నా చేస్తే మీకొచ్చిన ఇబ్బంది ఏమిటి..? దౌర్జన్యంగా, అక్రమంగా వ్యవహరిస్తారా..?" అని నిలదీశారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగాల క్యాలెండర్ విడుదల చేస్తామని, ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అత్యంత సన్నిహిత కుటుంబాలని అన్నారు. ఈ రెండు పార్టీల కుటుంబాలు తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల తర్వాత కూటమిలో చేరతామని కేటీఆర్ అంటున్నారని.. వారిద్దరి దోస్తీకి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెసలకు గురువు ఒవైసీ అని ఆరోపించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా నిరుద్యోగ యువత ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారో కేసీఆర్ సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శించారు. కేంద్రమంత్రి అని కూడా చూడకుండా కిషన్‌రెడ్డి పట్ల పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారని మండిపడ్డారు.

### కేసీఆర్ నరనరాన కాంగ్రెస్ ఉంది: లక్ష్మణ్

'కాంగ్రెస్ నుంచే కేసీఆర్ రాజకీయ జీవితం ప్రారంభించారు. ఆయన నర నరాన ఆ పార్టీ ఉంది' అని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో బీజేపీని ఓడించడానికి కాంగ్రెసకు కేసీఆర్ ఆర్థిక సాయం చేశారని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో పరిహారం అందక ఆత్మహత్య చేసుకున్న రైతు అనంత అల్లోజి(45)ది ప్రభుత్వం చేసిన హత్య అని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డీకే అరుణ విమర్శించారు. గురువారం నాగర్‌కర్నూల్ మండలంలోని కుమ్మెర గ్రామానికి వెళ్లిన ఆమె.. అల్లోజి మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబానికి అరుణ రూ.లక్ష సాయం అందించారు. ఎమ్మెల్సీ కవిత చేసిన చెడు పనులకు ఈడీ నోటీసులు పంపిస్తే.. వాటిని మోదీ నోటీసులుగా వర్ణించడం సరికాదని ఎంపీ అర్వింద్ అన్నారు. కళ్లు నెత్తికెక్కి మాట్లాడిన మాటలు ఆమె అహంకారానికి నిదర్శనమని అర్వింద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

### కిషన్‌రెడ్డిది దొంగ దీక్ష: ఎంపీ బడుగుల

నిరుద్యోగుల పేరిట కిషన్ రెడ్డి దొంగ దీక్ష చేస్తున్నారని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఆయన కేంద్రంపై నిరసన తెలపాలని అన్నారు. గురువారం బీఆర్ఎస్ ఎల్పీలో లింగయ్య మీడియాతో మాట్లాడారు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ సర్కారు.. దేశంలో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం ఏనాడూ పోరాటం చేయని కిషన్‌రెడ్డి.. కేంద్ర మంత్రి హోదాలోనూ రాష్ట్రానికి ఏమీ చేయలేదని విమర్శించారు.

# క్రమబద్ధీకరణ కాలయాపన చేస్తే నిరసన కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తాం: కాంట్రాక్ట్ అధ్యాపకులు



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రమబద్ధీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తే నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కాంట్రాక్ట్ అధ్యాపకులు హెచ్చరించారు. తమని క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌తో ఉస్మానియా యూనివర్సిటీలో కాంట్రాక్టు అధ్యాపకులు చేస్తున్న పెన్ డౌన్ అండ్ చాక్ డౌన్ నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. తరగతులు బహిష్కరించి, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల బస్ స్టాప్ వద్ద బైఠాయించారు. తక్షణమే తమని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ధర్మ తేజ మాట్లాడుతూ గత 15 రోజుల నుండి కాంట్రాక్ట్ అధ్యాపకులం విధులకు హాజరు కాకుండా ఇంత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, యునివర్సిటీ అధికారులు పట్టించు కోకపోవడం బాధాకరం అన్నారు. చోద్యం చూస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గత నాలుగు నెలలుగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా పరిధిలోని అన్ని కళాశాలలో విద్యార్థులు తరగతులు జరగకపోవడం వలన ఇబ్బంది పడుతున్న, సంబంధిత అధికారుల నుండి స్పందన రావడం లేదన్నారు. పాఠాలు చెప్పాల్సిన అధ్యాపకులు రోడ్లపై కూర్చొని ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని, లేనిపక్షంలో అన్ని యూనివర్సిటీల కాంట్రాక్టు ఉద్యోగులు, విద్యార్థి సంఘాలు, ఎన్జీవో సంఘాలతో, ఉధృతమైన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మ రెడ్డి, డాక్టర్ రామేశ్వర్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ స్రవంతి రెడ్డి, వెంకటేశ్వర్లు, డాక్టర్ ఉపేందర్ రావు, డాక్టర్ సత్యం, డాక్టర్ కిరణ్, డాక్టర్ కృష్ణయ్య,డా. రమేష్, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కిషన్ రెడ్డికి మద్దతు ప్రకటిస్తూ అరెస్ట్ పద్ధతిని ఖండిస్తూ.. ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయనున్న హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ 24 గంటల నిరాహార దీక్ష చేస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని అరెస్ట్ చేయడం, ప్రజాస్వామ్య పద్ధతిలో చేస్తున్న దీక్ష ను భగ్నం చేయాలని పోలీస్ అధికారులు ప్రయత్నం చేయడం, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని పోలీసులు అరెస్ట్ చేసి బీజేపీ పార్టీ ఆఫీసులో వదిలి పెట్టడం, ప్రజావ్యతిరేక నిర్ణయమని, హైకోర్టు సుప్రీంకోర్టు అడ్వకేట్ పిట్ట శ్రీనివాస్ రెడ్డి దీనిని ఖండిస్తూ, పట్టు వదలకుండా 24 గంటల దీక్షను కొనసాగించిన కిషన్ రెడ్డి కి మద్దతు ప్రకటించారు అరెస్టులకు వెరవకుండా ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా దీక్ష చేయడం చూసి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని 30 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని,పిట్టా శ్రీనివాసరెడ్డి డిమాండ్ డిమాండ్ చేస్తూ. హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వాజ్యం కింద పిటిషన్లు దాఖలు చేనున్నట్లు న్యాయవాది పిట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ శ్రేణులు తమ నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యార్థులకు మేలు చేయాలని కోరారు.ఈ సందర్భంలోనే హైకోర్టు న్యాయవాదులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సంఘీ భావం ప్రకటించారు.

## బాబు అరెస్టు పట్ల ఓయూ లో నల్ల జెండాలతో నిరసన



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు తలారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభిమానులు కళ్లకు గంతలు కట్టుకొని నల్ల జెండాలతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే టిడిపి పై దాడులకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. వెంటనే చంద్రబాబు నాయుడు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అభిమానులు గోపి ,నరేందర్, మల్లేష్ ,కృష్ణంరాజు, దిలీప్, వెంకటేష్, ప్రదీప్ ,మహేష్, అజయ్, శ్రీనాథ్ ,నరేష్, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అధికారానికి శ్రీకారం చుట్టబోతున్న విజయభేరి సభను విజయవంతం చేద్దాం

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గం మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డులో రాయల్ ఫంక్షన్ హాల్లో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ నెల 17వ తేదీన తుక్కుగూడలో నిర్వహిస్తున్న సోనియ గాంధీ "విజయభేరి" సభకు కోసం ముఖ్య సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధులుగా టీపీసీసీ సభ్యులు మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళ్ రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ విజయభేరి సభకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని, అలాగే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్, ఎస్టీ, ఎస్సీ డిక్లరేషన్స్, బీసీ డిక్లరేషన్ ప్రకటించారని, ప్రధానంగా 17 న జరిగే సభలో సోనియా గాంధీ ఐదు హామీలను ప్రకటించబో తున్నారని, కావున కాంగ్రెస్ కార్యకర్తలతా సంఘటితమై ఈ విజయభేరి సభను విజయవంతం చేయాలన్నారు. అదే విధంగా 14 సంవత్సరాల పటు ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్రబాబుని అకస్మాత్తుగా అర్ధరాత్రి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యన్నారు. ముఖ్యమంత్రిగా సమైఖ్య ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేయడం బీజేపీ నేతల సలహాతో, సూచనతో జరిగిందన్నారు. బీజేపీ తొమ్మిది సంవత్సరాల కాలంలో అనేక రాష్ట్రాల్లో ఈడీ ద్వారా, సీబీఐ ద్వారా నాయకుల్ని బెదిరించడం ఇవన్నీ ప్రజాస్వామ్య వ్యవస్థకి మంచిది కాదని ఈ మోడీ కేడి పరిపాలన అంతమొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, విట్టల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్స్ మధు గౌడ్, మేకల రమేష్, కుక్కల రమేష్, ప్రవీణ్, జాన్ దేవదానం, వర్కింగ్ ప్రెసిడెంట్స్ నరసింహ యాదవ్, మట్టే ప్రసన్న కుమార్, గోవింద్ గౌడ్, అస్లాం, మల్లేష్ యాదవ్, మహిళా ప్రెసిడెంట్స్ రేణుక, రజిత, విజయ లక్ష్మి, క్రిష్ణ వేణి, జోజమ్మ, సీనియర్ నాయకులు తూము సంతోష్, యుగంధర్ రెడ్డి, ఎండీ సమీ, మహేష్ గౌడ్, శేఖర్ గజానంద్, నయీమ్, జ్యోతి, రేష్మ, సాయి భారతి, కౌసల్య మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ప్రొఫెసర్ కు ప్రతిష్టాత్మక అమెరికన్ అసోసియేషన్ క్యాన్సర్ రీసెర్చ్ గుర్తింపు




సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) ఉస్మానియా యూనివర్సిటీ జెనెటిక్స్ అధ్యాపకురాలు ప్రొఫెసర్ అనుపల్లి రోజా రాణికి అరుదైన గుర్తింపు లభించింది. అమెరికన్ అసోసియేషన్ క్యాన్సర్ రీసెర్చ్, యునైటెడ్ స్టేట్స్ నుండి ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును పొందింది. ఆమె చేసిన నాణ్యమైన పరిశోధన తో పాటు 75 కంటే ఎక్కువ జాతీయ మరియు అంతర్జాతీయ పరిశోధన ప్రచురణలు, అంతర్జాతీయ పేటెంట్లు మరియు క్యాన్సర్ జీవశాస్త్ర రంగాలలో పరిశోధన కోసం ఈ అసోసియేషన్‌లో క్రియాశీల సభ్యత్వాన్ని పొందింది. ఆమె మార్గదర్శకత్వంలో 11 మంది పరిశోధకులు తమ Ph.D పూర్తి చేశారు. మరియు 8 మంది ప్రస్తుతం ఆమె ఆధ్వర్యంలో పరిశోధనలు పనిచేస్తున్నారు. చాలా తక్కువ మంది వ్యక్తులు పొందే గుర్తింపును ఆచార్య రోజారాని దక్కించుకుంది. ప్రొఫెసర్ ఎ. రోజా రాణి కి దక్కిన గుర్తింపు పట్ల ఓయూ అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) అల్లాపూర్ డివిజన్ లో వీ.ఎన్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన పథకం ఖాతాలను తన స్వంత ఖర్చులతో తెరిపించారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ సిబ్బంది మాట్లాడుతూ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు గత సంవత్సరం నుండి పోస్టల్ శాఖకు సహకారం అందిస్తున్నారని, రూ. 8 లక్షలు తన స్వంత ఖర్చులతో వివిధ ఖాతాలు తెరిపించారన్నారు. డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ఇంటింటికీ పథకాలకు దరఖాస్తు చేస్తున్నామన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా 10 సంవత్సారాల లోపు గల ఆడబిడ్డలను ఈ పథకంలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తన స్వంత ఖర్చులతో చేర్చుతున్నారని తెలిపారు. బాలుర కొరకు పబ్లిక్ ప్రోవిడెంట్ ఫండ్ పథకానికి దరఖాస్తు చేస్తున్నామని చెప్పారు. అలాగే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాద బీమాని దరఖాస్తు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం శుక్ర, శనివారం కూడా నిర్వహిస్తామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పోస్టల్ శాఖ సిబ్బంది వడ్డేపల్లి రాజేశ్వర్ రావును శాలువాతో సత్కరించి, చిరు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సౌత్ సబ్ డివిజన్ ఏ.ఎస్.పీ దండప్ప, కూకట్ పల్లి పబ్లిక్ రిలేషన్ ఇన్స్పెక్టర్ నర్సింలు, కూకట్ పల్లి ఎస్.పీ.ఎం హరి చందర్, తపాలా శాఖ సిబ్బంది, కంటెస్టెంటెడ్ కార్పొరేటర్ శ్రీలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు విజయ్, సీనియర్ నాయకులు పులిగొళ్ల శ్రీను, భాను, రేఖ, సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి, యాది రెడ్డి, రాములు, రాజిరెడ్డి, నారాయణరావు, రామ్మోహన్, హరికృష్ణ, రాజ్ కుమార్, దినేష్ నాయక్, దరఖాస్తుదారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి స్వర్గీయ డా.బుర్గుల రామకృష్ణ 56వ వర్ధంతి

హైదరాబాద్ (వాయిస్ టుడే) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి స్వర్గీయ డా.బుర్గుల రామకృష్ణ 56వ వర్ధంతి సందర్భంగా GHMC హైదరాబాద్ పరిధిలో ట్యాంక్ బండ్ దగ్గర రామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న హర్యన గవర్నర్ బండారు దత్తాత్రేయ. మరియు మాజీ మంత్రి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. కే.రమ చంద్ర మూర్తి, సీనియర్ జర్నలిస్ట్, భూసని వెంకటేశ్వర్ రావు రిటైర్ ఐఏఎస్ మరియు స్వర్గీయ బురుగుల రామకృష్ణ రావు కుమారుడు బురుగుల లక్ష్మణ్ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి

కోఠి, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 12 విశ్వవిద్యాలయాలలో ఉన్న 14 వందల మంది కట్రాక్టు లెక్చరర్లను ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్టు వ్యవస్థ లేకుండా చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. తాము గత 30 సంవత్సరాలుగా టీచింగ్ చేస్తూ..ఎంతో మంది నిరుపేదలకు విద్యను అందిస్తున్నామని అయినా.. తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా విధులను బహిష్కరించి పెన్ డౌన్ చేసినా ప్రభుత్వం దిగి రాకపోవడం దారుణమన్నారు. తక్షణమే తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకుంటే విశ్వవిద్యాలయలలో విద్యను స్తంభింపజేసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో డా. నర్సింహ రావు అసోసియేషన్ అధ్యక్షుడు, యాదయ్య సెక్రెటరీ, శేఖర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపేందర్ రావు, పావని, శైలజ, మయూరి, రజిని, భవాని, శ్రీవల్లి, జ్యోతి రాఘవేంద్ర ప్రసాద్ లతో పాటు పెద్ద ఎత్తున అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



## గిరిధర్ తెలుగు మాల మహానాడు ప్రెసిడెంట్ ప్రగడ సానుభూతి తెలిపిన బిజెపి మహిళా నాయకురాలు కీర్తిరెడ్డి

జూబ్లీహిల్స్‌ద, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే): యూసఫ్ గూడా డివిజన్ లోని ఎల్ ఎన్ నగర్‌కి చెందిన గిరింధర్, తెలంగాణ మాలమహానాడు ప్రెసిడెంట్ మరియు గ్రేటర్ హైదరబాద్ ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ యూనియన్ చైర్మన్ స్వర్గస్తులయ్యారు. వారి భౌతికకాయానికి పూలమాల వేసి, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.



## డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులను కలిసిన ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గురువారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,బిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోత శోభన్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మోతే శోభన్ రెడ్డి లు లక్ష్మారెడ్డిని శాలువా కప్పి అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయం మేరకు బిఎల్ఆర్ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నాచారం, మల్లాపూర్, చర్లపల్లి తదితర ప్రాంతాల్లో ఉన్న కార్మికులు,ప్రజలు బిఎల్ఆర్ కు మద్దతు తెలిపాలని వారు విజ్ఞప్తి చేశారు.



## మేడిపల్లి నూతన సిఐని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్, కొత్త లక్ష్మీ రవి గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్

మేడిపల్లి, సెప్టెంబర్ 14 ( వాయిస్ టుడే): రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ కి నూతన సీఐ (ఎస్ ఎచ్ వో) గా బాధ్యతలు చేపట్టిన పి. సైదులు ను బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, చెంగిచెర్ల (బిఆర్ఎస్) సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, చెంగిచెర్ల ఒకటవ డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బోడుప్పల్ కార్పోరేషన్ కు సంబంధించిన విషయాలను శాంతిభద్రతల గురించి తెలుసుకొని చర్చించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవి గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం తెలంగాణ పోలీసులు ఎల్లవేళల కృషి చేస్తున్నారని వారి కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ మోకు దెబ్బ నాయకులు పల్సం సోమన్న గౌడ్, కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రశాంత వాతావరణంలో గణేశ్ పండుగను జరుపుకోవాలి

### ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ప్రశాంత వాతావరణంలో గణేశ్ పండుగను జరుపుకోవాలని ఉప్పల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండప నిర్వాహకుల అవగాహన సమావేశానికి హాజరైన ఉప్పల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ లో 20 యేండ్ల నుండి గణేశ్ ఉత్సవాలు జరుపుకోవడం నిజంగా హర్షణీయం అని, ఈ సంవత్సరం కూడా అదే విధంగా శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన గణేశ్ ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిడియన్ రఘు బాబు,ఎసిపి నరేశ్ రెడ్డి,సీఐ గోవింద్ రెడ్డి,ఎస్సైశంకర్ నూతన కమిటీ అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి,అన్య బాలకృష్ణ, నిరంజన్ చారి,వివిధ సంఘాల ప్రెసిడెంట్స్,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్లోని శ్రీశ్రీశ్రీ స్వయంభు కాలభైరవ స్వామి దేవాలయంలో విశేష పూజలు

### – బిఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– అమావాస్య పర్వదినాన్ని పుష్కరించుకుని ఉప్పల్ భగాయత్లోని శ్రీశ్రీశ్రీ స్వయంభు కాలభైరవ స్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అఖండ టిం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ విశేష పూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు లక్ష్మారెడ్డి అభిమానులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి లక్ష్మారెడ్డి తో పాటుగా బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, అన్య బాలకృష్ణ, మేకల మధుసూధన్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు, గోనె అర్జున్ రెడ్డి, బాషపల్లీ నిరంజన్ చారి, శామీర్పేట వినోద్ రెడ్డి, కంచమేదీ శివయ్య, బొట్టు వెంకట్ ముదిరాజ్, ఈగ సంతోష్ ముదిరాజ్, పుట్లూరు ఉపేందర్, చింతల నర్సింహ రెడ్డి, షమిర్పెట్ రాకేష్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, కుడూముల ప్రదీప్ రెడ్డి, పంగా రాజేశ్వర్ రెడ్డి, పంగా మహేందర్ రెడ్డి, ఏమండ్ల రాం రెడ్డి, రాజు లింగాయత్, కడిగే శేఖర్, మంద శేఖర్, నర్సింహ రెడ్డి, బుచ్చిరెడ్డి, బొరంపేట రాము, బొరంపెట రవి, శ్రీనివాస్ చారి, భుత్కురి రాఘవేందర్, కిరణ్ కుమార్ గుప్తా, దామోదర్ రెడ్డి, సురేష్, రావుల నవీన్ గౌడ్, మస్తాన్ భాయ్, చంద్రా రెడ్డి, ఆంజనేయులు,రోశయ్య, సిద్ధయ్య, మధు, సల్ల రాజు రెడ్డి, సతీష్ చారి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది

### టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



బోడుప్పల్, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) : ఈ రోజు మేడ్చల్ నియోజకవర్గం గుండ్ల పోచంపల్లి లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ అధ్యక్షతన బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి విజయం వరిస్తుందన్నారు. ఈ నెల 17న జరిగే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , దేశం నలుమూలల నుండి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీడబ్ల్యూసీ సభ్యులు వస్తారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ కోసం మరో అడుగు ముందుకు వేస్తున్నారన్నారు. మేనిఫెస్టోతో కూడిన గ్యారెంటీ కార్డును ప్రతి ఇంటికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సభకు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు కోమలత,సేవాదళ్ కిషన్,%చీూఖ×% సోను కేతాన్,ఉపాధ్యక్షులు నాగా భూషణం చారీ,వార్డు అధ్యక్షులు సాయిపేట మల్లేష్,గుండ వినోద్,శ్రీకాంత్ ముదిరాజ్,సంతోష్,యాదయ్య,కృష్ణ రెడ్డి,నవీన్ ముదిరాజ్,నందు యాదవ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యసిద్ధిగణపతి దేవాలయంలో అక్రమ కూల్చివేతను ఆపివెయ్యాలి

### మేడిపల్లి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు - తుంగతుర్తి రవి



పిర్జాదిగూడ, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) : పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్యసిద్ధి గణపతి ఆలయంలో జరుగుతున్నటువంటి అక్రమ కూల్చివేతకు సందర్భంగా మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఈరోజు పీర్జాదిగూడ మున్సిపల్ సిబ్బంది అన్యాయంగా అక్రమంగా ఎటువంటి సమాచారం నోటీసులు ఇవ్వకుండా JCBతో దేవాలయం కూల్చివేస్తున్నారు. అని ప్రశ్నించగా రోడ్డు విస్తరణ కోసం చేస్తున్నామని అధికారులు చెప్తున్నారు. దేవాలయం కూల్చకుండా ఆపివేయాలి అని దేవాలయ అక్రమ కూల్చివేతపై మండ్డిపడ్డారు, రోడ్డు మీద ఉన్న దేవాలయమును రోడ్డు విస్తరణ భాగంగా ఎవరికీ సమాచారం లేకుండా,గుడిని వెనుకకకు జరిపినారు, ఇప్పుడు మల్లి రోడ్డు విస్తరణ అని కూల్చివేస్తున్నారు. అప్పుడు తెలవదా రోడ్డు విస్తరణ ఉందని,అయినా రోడ్డు విస్తరణ ఒక సైడ్ జరుగుతుందా, రెండువెయిపుల జరుగుతుందా,ఈ గుడి ఉన్న ప్రదేశం లోనే విస్తరణ అంటు కూల్చి వేస్తున్నారు, ఈ మధ్యలో పిర్జాదిగూడ మున్సిపాలిటీలో ఎక్కువగా హిందూ దేవాలయాల మీద దాడులు విపరీతంగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. మేడిపల్లి బీజేపీ పార్టీ బండారు పవన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాల మీద అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తున్నారు మీరే కాదా పర్మిషన్ లు ఇచ్చింది. ఎలా కూల్చివేస్తారు( పి ఎం సి ) లో చాలా బు అక్రమాలు జరుగుతున్నాయి వాటిని ఆపండి వాటి మీద దృష్టి పెట్టండి మ హిందూ దేవుళ్ళ మీదికి వస్తే సాహించేది లేదని అవసరమైతే మున్సిపల్ కార్యలయాన్ని ముట్టడిస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ భాను, జైపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితర హిందూ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు, తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు మరియు బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ అధికారులతో మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని, రహదారుల మీద చెట్ల కొమ్మలు తొలగించాలని రోడ్ల గుంతలను మరమ్మతులు చేయాలని మండపాల వద్ద శానిటేషన్ పనులను మరియు డ్రైనేజ్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు, విద్యుత్ శాఖ అధికారులు మండపాల వద్ద ఎటువంటి ప్రమాదం జరగకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు, జిహెచ్ఎంసి పరిధిలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కొల నులలో గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని నిమజ్జనానికి వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని ఎప్పటికప్పుడు నిమర్జనం వ్యర్థాలను తొలగిస్తూ సానిటేషన్ చేయాలని అధికారులను డిప్యూటీ మేయర్ ఆదేశించారు.

## కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయండి: కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్ చెరు (వాయిస్ టుడే): సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాద్ తుక్కుగూడలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రామచంద్రాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొని విజయభేరి సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అరుణ్ గౌడ్ సభ విజయవంతం చేయాలని పార్టీ పై అభిమానంతో లక్ష రూపాయల చెక్ ను కాట శ్రీనివాస్ గౌడ్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కో ఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, పీసీసీ మెంబెర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్లు సుధాకర్ గౌడ్, వడ్డె క్రిష్ణ, పుట్ట నర్సింగ్, టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, మున్సిపాలిటీ ప్రెసిడెంట్స్ శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్స్ ఈశ్వర్ సింగ్, శ్రీనివాస్, స్టేట్ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ నరసింహ, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ యాదగిరి, అసెంబ్లీ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు, కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## కార్య సిద్ది వినాయక స్వామి గుడి ప్రాంగణంలో దేవాలయం కూల్చివేత



మేడిపల్లి, (వాయిస్ టుడే) మేడిపల్లి, (సిపిఐఆర్) రోడ్లో గల కార్య సిద్ది వినాయక స్వామి గుడి ప్రాణగంలో PMC మున్సిపల్ సిబ్బంది అన్యాయంగా అక్రమంగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా JCBతో దేవాలయం కూల్చివేస్తున్నారని .హిందూ కార్యకర్తలు ప్రశ్నించగా రోడ్డు విస్తరణ కోసం చేస్తున్నామని అధికారులు చెప్తున్నారు. దేవాలయం కూల్చకుండా ఆపివేయాలి అని అడగడం కోసం కొందరు హిందూ సంఘాల కార్యకర్తలు అక్కడికి వెళ్లారు. దేవాలయ అక్రమ కూల్చివేతపై హిందూ సంఘాల కార్యకర్తలు అందరూ కలిసి స్థానికంగా ఉన్న మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. అలాగే ఈ మధ్యలో పిర్జాదిగూడ మున్సిపాలిటీలో ఎక్కువగా హిందూ దేవాలయాల మీద దాడులు విపరీతంగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి ఉద్యమం చేస్తామని హిందూ పరిషత్ సంఘాలు హేచ్చరించారు.

## త్వరలో పటాన్చెరుకి బాబా రాందేవ్ రాక

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### హరిద్వార్లో పతాంజలి సంస్థ సీఈవో బాలకృష్ణతో భేటీ




పటాన్చెరు: యోగా గురువు బాబా రాందేవ్ అతి త్వరలో పటాన్చెరులో పర్యటించనున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. హరిద్వార్ లోని పతాంజలి సంస్థ సీఈవో బాలకృష్ణతో గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పటాన్చెరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న యోగ కేంద్రం వివరాలను ఆయనకు వివరించారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వివిధ కార్యక్రమాల ద్వారా యోగ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం జరుగుతోందని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో అందరికీ ఉపయోగపడేలా యోగా కేంద్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. యోగా కేంద్రం ప్రారంభోత్సవానికి బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేయగా, ఇందుకు వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఫతేనగర్ ఫ్లైఓవర్ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని మేయర్‌కు వినతి

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్




ఫతేనగర్, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాలానగర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులపై దృష్టి సారించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక చొరవ చూపించి ఫ్లైఓవర్ నిర్మించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించి బాలానగర్, ఫతేనగర్ లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపారని తెలిపారు. దశాబ్దాల కాలం నుంచి ఎన్నో ప్రభుత్వాలు వచ్చిపోయాయని ఏ ప్రభుత్వం కూడా ఫతేనగర్ ఫ్లైఓవర్ విస్తరణ పనులు, నెలకొన్న ట్రాఫిక్ ఇబ్బందులను నివారించడానికి ముందుకు రాకపోవడం గమనార్హమన్నారు. ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సమస్యను కూడా మంత్రి కేటీర్ దృష్టికి తీసుకెళ్లి ఫ్లైఓవర్ విస్తరణ పనులకు ఆమోదానికి ఒప్పించారని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడిన తరువాత నిర్మాణ పనులు చేపట్టడానికై దుకాణాల సమూదాయాల్లో వ్యాపారాలు చేస్తున్నవారి స్థానికుల నివాసాలకు నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఆ నోటీసులో భవన యాజమానుల స్థలంలో పాత రికార్డ్ ప్రకారం రోడ్డు ఉందని, నోటీసులు ఇవడంతో వారి అనుమానాలను మేయర్ వద్ద కార్పొరేటర్ చర్చించి క్షుణ్ణంగా వివరించగా, సమస్యపై సానుకూలంగా స్పందించిన మేయర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో స్థానికులు వర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ సతీష్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.




## గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన అధ్యక్షుడు అహమద్

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 14( వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ హెచ్ఎఫ్ నగర్ లోని గ్రేటర్ హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో 200 మంది లేబర్ లకు గుర్తింపు కార్డు అందజేశారు వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున కూడా వాళ్లకి ఆఫీస్ కొరకు స్థలం పెదయించాలని అన్నారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ లేబర్లకు చాలా సహకారం చేస్తున్నారని వాళ్ళ సమస్యలు ఏమున్న త్వరలో పూర్తి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అహ్మద్ యాదగిరి ఫారుక్ రమేష్ నాయక్ పొలం కృష్ణ శంకర్ బాలు బంగారి ఇతర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు..

# ఐఐసీటీని సందర్శించిన గీతం ఫార్మసీ విద్యార్థులు



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలోని ఎం.ఫార్మసీ, బి.ఫార్మసీ విద్యార్థుల బృందం గురువారం తార్నాకలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ని సందర్శించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సి.హెర్దు, డాక్టర్ పి.గోపీనాథ్ నేతృత్వంలో విద్యార్థుల బృందం మనదేశంతో పాటు దక్షిణాసియాలోనే జాతీయ మోల్ బ్యాంక్ ను కలిగి ఉన్న తొలి ఇన్స్టిట్యూట్ ప్రసిద్ధి చెందిన సీఎస్ఐఆర్–ఐఐసీటీని సందర్శించింది. ఇక్కడ 16 మిలియన్ల అణువులను ఘన, ద్రవ రూపాలలో మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వచ్చి, క్రయోజెనిక్ పరిస్థితులను ఉపయోగించి నిల్వ చేయగల సామర్థ్యం ఉంది. కరోనా వైరస్ మహమ్మారి సమయంలో కోవాక్సిను కనుగొనడంతో పాటు ఎయిడ్స్ చికిత్స కోసం ఔషధాల అభివృద్ధితో ఐఐసీటీ గణనీయమైన కృషి చేసిన విషయం విదితమే.

ఈ సందర్భంగా గీతం ఫార్మసీ విద్యార్థులు గౌరవనీయ శాస్త్రవేత్తలు డాక్టర్ సి రామకృష్ణ, డాక్టర్ నవీన్లతో సంభాషించారు. సీ–హార్స్ మెషీన్, కన్ఫోకల్ మైక్రోస్కోప్, ఫ్లో సిట్రోమీటర్, సెల్ కల్చర్ ల్యాబ్, వెట్ ల్యాబ్, ఎనలిటికల్ లాబొరేటరీలతో సహా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వివిధ ప్రయోగశాలలను కూడా విద్యార్థి బృందం. సందర్శించి, నాటి సనితీరు గురించి తెలుసుకున్నారు. బలసిటి సందర్శన విద్యార్థుల కెరీర్ అవకాశాలకు ఉపయోగపడడమే గాక, మంచి సమాచారాన్ని. తెలుసుకుని ప్రేరణ పొందేందుకు, ఆచరణాత్మక అభ్యాసంతో పాటు వృత్తిపరమైన అభివృద్ధికి ఉపకరించింది. ఆత్యాధునిక పరిశోధన, సాంకేతికలను ప్రత్యక్షంగా చూడడంతో పాటు ఆయా ప్రయోగశాలలను పనితీరును స్వయంగా పరిశీలించారు. ఫార్మాస్యూటికల్ అధ్యయనాలలో వర్ధమాన ఫార్మసిస్టులు మరింత శ్రేష్ఠతను కొనసాగించడానికి ఇది దోహపడుతుండడనంలో అతిశయోక్తి లేదు. ఇంత మంచి అవశాకాన్ని గీతం విద్యార్థులకు కల్పించిన సీఎస్ఐఆర్–ఐఐసీటీకి గీతం అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఇక్రిశాట్ సందర్శన

మరో బృందం ఫార్మసీ విద్యార్థులు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యక్రిశాట్ను సందర్శించి, ప్రపంచ ఆహారోత్పత్తిని మెరుగుపరచడానికి ఇక్రిశాట్ చేపట్టిన అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. తృణ ధాన్యాలతో పాటు ఆహార ధాన్యాల దిగుబడిని పెంచడానికి ఇక్రిశాట్ అమలు చేసిన వ్యూహాలను క్షేత్ర పర్యటనలో పరిశీలించారు. ఈ పర్యటన ఆసాంతం ఉత్తేజకరంగా సాగడంతో పాటు వ్యవసాయ నమూనాల పనితీరు గురించి విద్యార్థులు ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందారు.




## ప్రజలకు ఇబ్బంది లేకుండా గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి: ఎమ్మెల్యే మాధరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): రాబోయే గణేష్ నిమజ్జోత్సవాలకు సంబంధించి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోనల్ కమిషనర్ మమత ఆధ్వర్యంలో గురువారం ఐడీఎల్ చెరువు వద్ద అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా గణేష్ నిమజ్జనానికి అత్యధిక ప్రజలు హాజరవుతారని కనుక ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలీసు, రెవెన్యూ, జీహెచ్ఎంసీ అందరూ సమన్వయం చేసుకుని ప్రజలకు సహకరించాలని సూచించారు. ప్రధానంగా ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా దారి మళ్లించే ట్రాఫిక్ బోర్డుల సూచిలను ప్రజలకు అర్థమయ్యేటట్లు వివరించాలని, అలాగే మంచినీరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మరియు నిఘా విభాగం, పారిశుధ్యం అన్నీ కూడా పటిష్టంగా నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ కు సంబంధించి ఎలక్ట్రిక్ పోల్స్ అవసరమైతే ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా వచ్చే వాహనాలు పార్కింగ్ కి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు కూడా వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో అన్ని విభాగాల ముఖ్య అధికారులు, పోలీస్, రెవెన్యూ జీహెచ్ఎంసీ, నియోజకవర్గ కార్పొరేటర్లు పాల్గొన్నారు.




## వికలాంగుల కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన...

### బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

కూకట్పల్లి :సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) కూకట్ పల్లి శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఎల్లమ్మ బండ లో మహంకాళి నగర్ లో జెంపన్న సుజాత అనే భార్యాభర్తలు వికలాంగులుగా జీవనం సాగిస్తున్నారు డాక్టర్ శిరీష ద్వారా విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ వెంటనే స్పందించి వికలాంగుల కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది... సహాయం చేసిన రవిసింగ్ కి బాధితులు ధన్యవాదాలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, స్వామి, తదితరులు పాల్గొన్నారు...

## అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాలు




జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) రహేమత్ నగర్ చౌరస్తా లోని ప్రతి అమావాస్య రోజున వెయ్యి మందికి పెండ్లి భోజనం తాటికొండ కృష్ణమూర్తి గుప్తా వర్తక సంగం అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. వారు మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి అన్నదాన కార్యక్రమం నీరు పేదలకు అందించటంతో మాకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో ఏం శ్యామ్ రావు ముదిరాజ్ జి నటరాజ్ యాదవ్. పివి బ్రహ్మనందం గుప్త కొవ్వూరి ప్రభు గుప్త ఇతరులు పాల్గొన్నారు

## ఎడ్లను పూజిద్దాం వ్యవసాయాన్ని రక్షిద్దాం

### డాక్టర్ కొండా దేవయ్య పటేల్



కూకట్పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) తెలంగాణాలో వ్యవసాయదారులు పంటను పండించడానికి సహాయపడే ఎడ్లను పూజించి గౌరవించే గొప్ప సాంప్రదాయ పండుగ ఎడ్ల పొలాలామాస పండుగ. శ్రీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వాహనం నందీశ్వరుడు అయిన మన మున్నూరు కాపుల కోడెడ్లు పండుగ, వ్యవసాయం ప్రధాన వృత్తిగా జీవించే మున్నూరుకాపుల ప్రధాన పండుగ ఎడ్ల పొలాలమాస పండుగ. ఎడ్లను పూజిద్దాం వ్యవసాయాన్ని రక్షిద్దాం అనే నినాదం తో విశిష్ట ఎడ్ల పొలాలమాస పండుగను చేసుకొని భవిష్యత్ తరాలకు వ్యవసాయం ప్రాముఖ్యతను తెలుపుదాం అని డాక్టర్ కుండా దేవయ్య పటేల్ అన్నారు, ఇట్టి విశిష్టమైన పండుగను తెలంగాణ మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగులు మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం (టిఎంకేఈడబ్ల్యూఏ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14వ తారీకు సాయంత్రం 4 గంటలకు ట్యాంక్ బండ్ మీద రఘుపతి వెంకట రత్నం నాయుడు విగ్రహం పక్కన స్థలంలో ఎడ్ల అలంకరణ, పూజ మరియు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎఫెక్ట్స్ కమిటీ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్, సర్దార్ పుట్టం పుర్షోత్యం రావ్ పటేల్ , రాష్ట్ర కార్యదర్శి తేళ్ల హరికృష్ణ, కార్యవర్గ కార్యదర్శి ఆకుల బాలకృష్ణ, ఓగే శీను, మున్నూరుకాపు రైతులు, పెద్దలు, మేధావులు, ఉద్యోగులు, మహిళలు, యువకులు, విద్యార్థులు అందరు హాజరై మహోన్నత ఎడ్ల పొలాలమాస పండుగ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులు, తెలంగాణ మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగులు మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం (టిఎంకేఈడబ్ల్యూఏ) తరపున ప్రతి ఒక్కరికి పేరు పేరున శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు

## బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రజక ఫిషర్మెన్ రాష్ట్ర సొసైటీల కమిటీ ఆవిర్భావ సభ



బాగ్ లింగం పల్లి:– సెప్టెంబర్ 14బీ(వాయిస్ టూ డే) రజక ఫిషర్మెన్ రాష్ట్ర సొసైటీల కమిటీ ఆవిర్భావ సభ బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక చైర్మన్ ఆమనగంటి సైదులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవో నెంబర్ 343ను అమలుపరుస్తూ రజకులకు గ్రామస్థాయి వరకు చెరువులపై హక్కు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ నుంచి గుర్తింపు కార్డు ఏర్పాటు చేస్తూ సొసైటీల రిజిస్ట్రేషన్ కు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొన్నే సంపత్ మరియు పెద్దాపురం కుమారస్వామి మాట్లాడుతూ జి.ఓ. అమలపరుస్తూ రజకుల ఉపాధి కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వడ్లకొండ ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చాకలి రాజీవ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుమాల మనోహర్, రాష్ట్ర కోశాధికారి నేరెళ్ల కుమార్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుప్పాల యాదయ్య, రాష్ట్ర యువత అధ్యక్షుడు అక్కెనపల్లి కృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి గజ్జల నాగరాజు, శశి కుమార్ . రాజు. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎడ్ల పొలాల మాస, బొడ్డెమ్మ పండుగ సంబరాలు వచ్చేయడాది ప్రభుత్వమే నిర్వహించాలి

### డాక్టర్ బాల శ్రీనివాస్ పటేల్

టాంక్ బండ్, సెప్టెంబర్ 14బీ(వాయిస్ టూ డే) ఎడ్ల పొలాల మాస, బొడ్డెమ్మ పండుగ వేడుకలు వచ్చేయడాది ప్రభుత్వమే నిర్వహించాలని డాక్టర్ బాల శ్రీనివాస్ పటేల్ అన్నారు. గురువారం మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ట్యాంక్బండ్ వద్ద ఎడ్ల పొలాల మాస, బొడ్డెమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డా బాల శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ లో మున్నూరు కాపు సామాజిక వర్గం వ్యవసాయ ఆధార కుటుంబాలు కాబట్టి పాడి పశువుల మీద కృతజ్ఞతతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వేడుకలు గుర్తించి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎనుముల సత్యనారాయణ పటేల్, ఎనుముల రాజు పటేల్, నాయకులు ఆర్మూర్ శ్రావణ్ కుమార్ పటేల్, రెన్ల రాజేష్ పటేల్, జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్,సీనియర్ జర్నలిస్ట్ ఆకుల రవీంద్ర ,ఉగ్గె శ్రీనివాస్ పటేల్ త దితరులు పాల్గొన్నారు



## భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) శ్రీ భవాని శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బాలప్ప ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యాలయం వద్ద హాజరై కార్మికులకు గురువారం నూతన ఐడెంటిటీ కార్డ్స్ చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక జెండా ఎగరవేసి కార్మికులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ భవాని శ్రమ శక్తి భవన నిర్మాణం అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రెడ్డిని శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక అధ్యక్షుడు బాలప్ప, వ్యవస్థాపక అధ్యక్షుడు నాగప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీను, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,బుల్లెట్ రాజు, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,ఆరోగ్యం, రౌండ్ల మహేందర్ రెడ్డి,ఆగం రెడ్డి, చంద్రయ్య ఇతర నాయకులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## నూతన భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

బాలానగర్ :సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడుతున్న కాలనీలలో సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడం తమ లక్ష్యమని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. గురువారం బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ కుష్ నగర్ లో రూ.12 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు కార్పొరేటర్ రవీందర్ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడ్తునట్టు తెలిపారు, ముఖ్య మంత్రి గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం ఏంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలనే సదుద్దేశంతో సీసీ రోడ్లు, కమిటీ హాల్ నిర్మాణం, మెరుగైన తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి వసతులు కల్పించేందుకై రాజీ పడకుండా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్, కాలనీ అధ్యక్షులు మహమ్మద్ మోసిన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జమీల్, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి, నాగేందర్ గౌడ్, ముత్యాల మురళీధర్, స్థానికలు మహమ్మద్ కరీముల్లా, కిషోర్, భాస్కర్, మహమ్మద్ ఫారూఖ్, ఆంజనేయులు, మరియు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మగ మృతదేహానికి అంత్యక్రియలు చేసిన MDR ఫౌండేషన్

పటాన్ చెరు: నియోజకవర్గంలోని గుర్తు తెలియని ఒక మగ సుమారు 50నుండి 60 సంవత్సరాల మృతి దేహానికి అంత్యక్రియలు చేసిన MDR ఫౌండేషన్. వివరాలలోకి వెళితే 11 తారీఖున పటాన్చెరు బస్టాండ్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయసున్న వృద్ధుడు చనిపోవడం జరిగింది. మృతదేహాన్ని పోలీస్ శాఖ వారి సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించమని MDR ఫౌండేషన్ ను సంప్రదించగా తక్షణమే స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు ఆర్థిక సహకారంతో అధ్యక్షుడు మధుసూదన్ అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసు వారు మాట్లాడుతూ సొంతవారే కరువైన ఈ సమాజంలో రాష్ట్రంలో ఎవరైనా చనిపోతే మానవ దృక్పథం అంతేకాకుండా సమాజంలో ఏదో రకంగా సేవ చేయాలనే ఉద్దేశంతో సేవ చేస్తున్న %వీణ=% ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారు చేయుచున్న సేవ మామూలు సేవ కాదని సమాజం పట్ల సామాజికంగా ప్రతిష్టమైన బాధ్యత సేవ చేయాలనే దృఢ సంకల్పం ఉత్సాహం వారిలో మెండుగా కనిపిస్తుందని మానవసేవే మాధవ సేవగా భావించి చేస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు తో కలిసి గురువారం బాలాజీ నగర్ లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధికి మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వాగతం పలికారు. ప్రజలు అందించిన వినతులను స్వీకరిస్తూ అభివృద్ధిని వివరిస్తూ పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దాదాపు అన్ని డివిజన్లోని ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని, ఎక్కడైనా సమస్య ఉంటే పాదయాత్రలో ప్రజలు తెలియపరుస్తున్నారని, దానికి సంబంధించిన పనులకు వెంటనే చర్యలు తీసుకునే విధంగా అధికారులుకు ఆదేశాలు జారీ చేస్తున్నామని చెప్పారు. ప్రతిరోజు వేలమంది హైదరాబాద్ మహానగరంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో మంచినీటి సరఫరాకు ఎక్కడ ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేశారని, ఇందులో భాగంగానే భూగర్భ పైప్లైన్ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని భవిష్యత్తులో ఇక మంచినీరు కొరత రాకుండా హైదరాబాద్ మహానగరం నిలవబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు శ్రావణ్ కుమార్, పగుడాల బాబూరావు తో పాటు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు సామూహికంగా కోటి కుంకుమార్చన కార్యక్రమం

కూకట్పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) లింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు చివరి శ్రావణ మాసము శుక్రవారం సందర్భంగా అంటే 15.09.23 సాయంత్రం మూడు గంటల నుండి సాయంత్రం వరకు నిమిషాల వరకు సామూహికంగా కోటి కుంకుమార్చన కార్యక్రమం జరుగును ఈ కార్యక్రమము శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళా శాసనాలు తో ఆలయ ప్రధానార్చకులు శ్రీమాన్ రామకృష్ణమాచార్యులు రాఘవాచార్యులు గారి పర్యవేక్షణలో జరుగుతాయాని ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ తెలిపారు.




## అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలి...!

పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) గోదావరిఖని. తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జేఏసీ పిలుపు మేరకు సమ్మెలో పాల్గొంటున్న మంథని, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు ముట్టడి జరిగింది ఈ సందర్భంగా బూడిద గణేష్ జి జ్యోతి మాట్లాడుతూ చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులపై సమ్మె విరమించాలని అధికారులు అంగన్వాడి టీచర్లకు ఫోన్లు చేసి వేధిస్తున్నారని ఇతర డిపార్ట్మెంట్ల ఉద్యోగులతో సెంటర్ల తాళాలు పగలగొట్టారు. నాలుగు రోజులు గడిచినప్పటికీ ఈ వేధింపులు ఆగడం లేదన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా గర్భిణీ బాలింతలకు పసిపిల్లలకు ఎటువంటి ఆటంకం లేకుండా అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. గత్యంతరం లేకనే అంగన్వాడి ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లడం జరిగిందన్నారు . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నాయకత్వాన్ని చర్చలకు పిలిచి కనీస వేతనం 26 వేల రూపాయలు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బీ వనజారాణి, కే శోభ, వై సుగుణ , సిహెచ్ హరిత ,టి కృష్ణ కుమారి, స్వరూప ,సులోచన కొండమ్మ అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ రాజ్ ఠాకూర్ గెలిపించండి: మనాలి ఠాకూర్

పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) గోదావరిఖని. స్వచ్ఛందంగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మద్దతుగా తెలిపిన మహిళలు పలు డివిజన్లోని మహిళలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.. ఇంతమంది మహిళలు రాజ్ ఠాకూర్ కు అండగా నిలవడం సంతోషకారం అని అన్నారు. రాజ్ ఠాకూర్ మనం అందరం కలిసి గెలిపించుకొని మన ప్రాంతం అభివృద్ధి చేసుకోవాలి అని అన్నారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే చేసే అభివృద్ధి పనులగురెంచి వివరించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం నియోజకవర్గ ఇంచార్జి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు.



## మార్గదర్శి సేవా సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని

వరంగల్ జిల్లా బ్యూరో(వాయిస్ టుడే) వరంగల్ ఉర్సు గాంధీనగర్ లోని మార్గదర్శి సేవా సంఘం వారి వార్షికోత్సవం మరియు నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మార్గదర్శి సేవా పరపతి సంఘం దినదినాభివృద్ధి చెంది అన్ని వర్గాల వారికి ఆదర్శప్రాయంగా నిలిచి సమిష్టి కృషితో సేవాభావంతో అంకితభావంతో ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ 22 సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా మార్గదర్శి సేవా సంఘం సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. మార్గదర్శి సేవా పరపతి సంఘానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్ల రవి, మాజీ కార్పొరేటర్ పిఏసిఎస్ చేర్మెన్ కేడల పద్మ జనార్దన్,డివిజన్ అధ్యక్షులతో పాటు సేవా సంఘం అధ్యక్షులు గడ్డం మహేందర్ ఉపాధ్యక్షులు భుర మహేష్ కార్యదర్శి సాజిత్ అలీ, సహాయ కార్యదర్శి బూర రవి,క్యాషియర్ ఆడెపు రఘు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# మీ ఫ్యామిలీలో ఉద్యోగాలు.. మా ఫ్యామిలీలో నిరుద్యోగులు!

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ ఘాటు విమర్శ

గోదావరిఖని, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిన్న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద నిరుద్యోగులకు మద్దతుగా చేపట్టిన నిరసన దీక్ష ను పోలీసులు భగ్నం చేయడానికి నిరసిస్తూ పెద్దపెల్లి జిల్లా , మంథని పట్టణంలో మండల శాఖ, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ...

కెసిఆర్ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇంటికో ఉద్యోగం ఇస్తానని, 3016 నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న, ఎటువంటి చలనం లేదు కెసిఆర్ కుటుంబంలో హరీష్ రావు, కేటీఆర్, సంతోష్ రావు, కు ఉద్యోగాలు ఇచ్చాడు, ఎంపీగా ఓడిపోయిన బిడ్డ కవిత కు ఎమ్మెల్సీగా ఉద్యోగం ఇచ్చావు, మరి మా కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం వద్ద? పేద మధ్యతరగతి తల్లిదండ్రులు వాళ్ల పిల్లల కొరకు అప్పులు చేసి మరి ప్రైవేటు కోచింగ్ సెంటర్లో చదివిపిస్తుంటే , 9 సంవత్సరాలు గడిచిన నోటిఫికేషన్లు వేయక ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు, వారికి కారణం నువ్వు కాదా కెసిఆర్, తెలంగాణ ఉద్యమంలో నీళ్లు నిధులు నియామకాలు అని, ప్రజలందరిని మోసం చేసి న్యాయం చేయమని అడిగితే బిజెపి పార్టీ నాయకులను అక్రమంగా



అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందుతున్నావు, మా మంతిని ప్రాంతంలో ఇద్దరు నాయకులు ఒకరు ఎమ్మెల్యే, ఒకరు జడ్పీ చైర్మన్ ఉండి కూడా స్థానిక యువతకు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, ఒక పెద్ద కాలేజ్ కూడా తీసుకురాని అసమర్ధులను ఎందుకు గెలిపించామని ఈరోజు ప్రజలు బాధపడుతున్నారు, బిజెపి ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం, ఇప్పటికైనా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని బిజెపి పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువ నాయకులు, వివిధ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పుట్టిన రోజున దంపతుల నేత్రదానం అంగీకారం!

### అభినందన పత్రాన్ని అందజేసిన సదాశయ ఫౌండేషన్..!

గోదావరిఖని, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) ద్వారక నగర్ కు చెందిన జర్నలిస్టు, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ మేనేజర్ కేపీ శ్రీనివాస్ గురువారం తన పుట్టిన రోజు సందర్భంగా మరణానంతరం నేత్రదానం చేస్తానని అంగీకారం ప్రకటించారు. శ్రీనివాస్ తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించిన, అతని భార్య భాగ్యలక్ష్మి కూడా తన మరణానంతరం నేత్రదానం చేస్తానని ప్రకటించారు. పలువురికి స్ఫూర్తిగా నిలిచిన ఈ దంపతులను గురువారం సాయంత్రం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందించి, వారికి అభినందన పత్రాన్ని స్వచ్ఛంద సంఘాల ముఖ్య సలహాదారులు దాయానంద్ గాంధీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కేపీ శ్రీనివాస్ దంపతుల ఆదర్శ నిర్ణయాన్ని కొనియాడారు. పారిశ్రామిక ప్రాంతంలో చెరగని ముద్ర వేసుకున్న సీనియర్ జర్నలిస్ట్ కేపీ రామస్వామి కుమారుడైన శ్రీనివాస్ కూడా, ఆదర్శ భావాలతో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న తీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, కే ఎస్. వాసు, డబ్బేట శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభనికి ముస్తాబావుతున్న ధార్మిక భవన్

వరంగల్ (వాయిస్ టుడే): వరంగల్ నగరంలో ధార్మిక భవన్ ఈ నెల 21న ఈ భవనాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మల్టీజోన్ పరిధిలోని 19 జిల్లాల పరిపాలన వ్యవహారాలు ఇక్కడి నుంచే కొనసాగనున్నాయి దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్, మేడారం సమ్మక్క -సరలమ్మ ఈవో దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం కార్యాలయలను ఇందులో ఏర్పాటు చేయనున్నారు.

## ఉచిత చెప పిల్లల పంపిణితో మత్స్యకారుల జీవితాలలో వెలుగులు: ఎమ్మెల్యే అరూరి



వర్ధన్నపేట: మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ హసన్ పర్తి పెద్ద చెరువులో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి 1లక్ష 85 వేల రూపాయల విలువగల 3 లక్షల 22 వేల ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో మత్స్య కార్మికుల కష్టాలు తీరాయని వారు ఆర్థికంగా ఎదిగాలని, డబ్బులు పెట్టి చేపపిల్లలను పెంచే స్తోమత లేని వారికి వంద శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికుల కోసం సొసైటీ ఏర్పాటు చేసి హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నగరాన్ని స్థిరమైన స్వర్గధామంగా మార్చేందుకు కృషి!

### వరంగల్ మహా నగర మేయర్, కమీషనర్ గుండు సుధారాణి, షేక్ రిజ్వాన్ బాషా

గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ మహా నగరాన్ని స్థిరమైన స్వర్గధామంగా మార్చేందుకు కృషి చేస్తామని వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్, కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఉద్ఘాటించారు. గురువారం హైదరాబాద్ మారియట్ హోటల్, కన్వెన్షన్ సెంటర్ లో 'అసోచామ్' నేతృత్వంలో "అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ - సుస్థిర నగరాలను ఊహించడం నిర్మించడం" అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించిన గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా. యుఎస్ కాన్సుల్ జనరల్ రెబెకా డ్రామే, ఫీనిక్స్ గ్రూప్ వ్యవస్థాపక చైర్మన్ సురేష్ చుక్కపల్లి, ఐ.ఆర్.ఎ.ఎస్. మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఎన్.వి.ఎస్. రెడ్డి, తెలంగాణ రాష్ట్ర విపత్తు డైరెక్టర్ జనరల్, ఐ.పి.ఎస్. వై.నాగి రెడ్డిలు పాల్గొని నగరాన్ని స్థిరమైన స్వర్గధామంగా మార్చేందుకు దోహదపడే ఇన్నోవేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లు, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్, పాలసీ ఫ్రేమ్‌వర్క్‌లు, పెట్టుబడి అవకాశాలపై కృషి చేసే అంశాలపై వారు ఈ సందర్భంగా చర్చించారు.





## అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరసన కార్యక్రమం

వేములవాడ, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని నిరుద్యోగ దీక్ష ఒకరోజు నిరాహార దీక్ష చేస్తున్న కిషన్ రెడ్డిని తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ ఈరోజు వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది తెలంగాణలో బిజెపి ఏ కార్యక్రమం చేపట్టినా బిజెపి నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేయడం నిర్భందించడం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా ప్రభుత్వ లాంచనాలతో మద్దతు ఇస్తుంది బిజెపి పట్ల నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల తెలంగాణ ప్రజల మద్దతుకు ప్రభుత్వం భయంతో అక్రమంగా బిజెపి కార్యక్రమాలను అడ్డుకోవడం బిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క పిరికిపంద చర్య ప్రభుత్వం వెంటనే తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కలిపించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమండ్లు, రామతీర్థపు హరీష్, బిళ్ల కృష్ణ, నామాల శేకర్, వంగపల్లి హరీష్, అన్నం నర్సయ్య,సత్యం, నవీన్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పెంపల పెంపకంతో మత్స్య సంపద వృద్ధి

### ఎంపిపి లావుడ్య సంధ్యారాణి

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి చేతుల మీదుగా నిర్వహించారు. ఇట్టి సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపల పంపిణీ తో చేప పిల్లల పంపిణీ తో మత్స్య సంపద మెరుగైందని గంగాపుత్రులు ఉపాధి కల్పన జరిగిందని గంగాపుత్రు లకు ప్రతి గ్రామంలో చేపల పంపిణీ కార్యక్రమంలో చేపలు ఇస్తూ పెంపకం వలన పరిశ్రమ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొప్ప కార్యక్రమం ఇది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి వో దామోదర్,ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు దొంతి నాగరాజు,సురేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.



# వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల జయప్రదం చేయండి

## బిజెపి దుష్ప్రచారాలను తిప్పికొట్టండి.. సిపిఎం జిల్లా కార్యదర్శి యుండి.జహంగీర్ పిలుపు




భువనగిరి ( వాయిస్ టుడే సెప్టెంబర్:14 ) భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం,పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం, బక్క చిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి పదిలక్షల ఎకరాల భూమిని భూమి లేని పేదలందరికీ పంచి, మూడు వేల గ్రామాలను విముక్తి చేసిన నాటి వీరతెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను ప్రజలకు తెలియ జేయడానికి నిర్వహిస్తున్న సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని, నాటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు రెండవ రోజు ముఖ్యఅతిథిగా యండి. జహాంగిర్ పాల్గొని మాట్లాడుతూ 4000 మంది ప్రాణాలు అర్పించి తెలంగాణ ప్రాంతాన్ని ఆనాడు జాగిర్దారునుండి, దొరల, భూస్వాముల నుండి, నిజాం రాజు నుండి విముక్తి చేసిన మహోజ్వలమైన చరిత్రను నేటి మతోన్మాద బీజేపీ హిందూ ప్రజలకు ముస్లిం రాజుకు మధ్య యుద్ధంగా చిత్రీకరిస్తూ వక్ర భాష్యాలు చెబుతున్నారని విమర్శించారు. కుల మతాలకతీతంగా యావత్ తెలంగాణ ప్రజలు పోరాడి లిఖించిన ఆ త్యాగాల చరిత్రకు బిజెపి మతం రంగు పూయడం చాలా దారుణమని అన్నారు. ఆనాడు తెలంగాణ ప్రాంతాన్ని ముస్లిం రాజు పరిపాలన కొనసాగించిన ఆయన కింద ఉన్న భూస్వాములు దేశ్ముకులు జాగిర్దారులు ఎవరని ప్రశ్నించారు. ఆ పోరాటంలో నిజాం విధానాలకు వ్యతిరేకంగా బందగి, షోయబుల్లాఖాన్, మఖ్దూం మొహియుద్దీన్ పోరాడి ప్రాణాలు అర్పించడం తెలియదా అని అన్నారు. ఇప్పటికైనా బిజెపి నాటి పోరాటంలో ఎలాంటి సంబంధం లేకున్నా తప్పుడు విషయాలను ప్రచారం చేయడం మానుకోవాలని లేకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికే సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10 నుండి అనేకమంది సాయిధ పోరాటంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ వారి యొక్క త్యాగాలను ప్రజలకు తెలియజేస్తూ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా అన్ని గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న 17వ తేదీన జిల్లాలోని పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామం నుండి జిల్లా జాత ప్రారంభమై వెంకిర్యాల, బ్రాహ్మణపల్లి, నాగిరెడ్డిపల్లి, వలిగొండ, సుంకిశాల, పులిగిల్ల, ఆలేరు, కొలనుపాక గ్రామాలలో సభలు, సదస్సులు నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కార్యదర్శి వరసభ్యులు మాటూరు బాలరాజు, పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, అన్నంపట్ల కృష్ణ, ఎదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేష్, సిలువేరు ఎల్లయ్య , అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, మోట ఎల్లయ్య, జిట్టా అంజిరెడ్డి, బస్వాపురం శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, ముత్తిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, ముస్తానపల్లి శాఖ కార్యదర్శి కళ్యం లక్ష్మీనరసయ్య, బస్వాపురం గ్రామ నాయకులు ఉడత విష్ణు, మధ్యపురం బాల్ నర్సింహ్మా, మచ్చ భాస్కర్, దేవేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### మాజీ ఎమ్మెల్సీ పువ్వాడకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే): మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలసి గురువారం ఖమ్మం మమతా వైద్య కళాశాల రజతోత్సవాలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావును మంత్రి హరీష్ రావుతో పాటు కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

### టెట్ పరీక్షకు సర్వం సన్నద్ధం

రాజన్న సిరిసిల్ల , సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) జిల్లాలో 15వ తేదీన నిర్వహించబోయే టెట్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ పరీక్షలు 15వ తేదీన ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ పేపర్ పరీక్షలు నిర్వహించ నున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి పేపర్ కు 3378 మంది విద్యార్థులు,రెండోవ పేపర్ 2937 మంది హాజరుకానున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలోనీ సిరిసిల్ల పట్టణంలో మొదటి పేపర్ వ్రాసేవారికి 15 సెంటర్లు, సెకండ్ పేపర్ వ్రాసేవారికి కొరకు 14 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించే పరీక్షలో హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష ప్రారంభం కావడానికి ముందే పరీక్ష కేంద్రం లో ఉండాలని అధికారులు సూచించారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్స్ పరికరాలు , సెల్ ఫోన్లు తీసుకు రావద్దని తెలిపారు. హాల్ టికెట్ లలో ఏమైనా తప్పులుంటే జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయంలో సరైన సరైన పత్రాల తో హాజరై సవరించుకోవాలని సూచించారు.

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి



గంభీరావుపేట సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాపాగారి రాజు గౌడ్ ఆధ్వర్యంలో యువ నాయకుడు లక్కం బాబు తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీగా యువకులు,మహిళలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అక్క పల్లి రాము పిడుగు శ్రీనివాస్ ,డాకిస్వామి , బోయిన గారి ఎల్లం , రొడ్డ బాలరాజు , అక్కపల్లి సిద్ధిరాములు,అక్కపల్లి సంతోష్, దోసల ఉదయ్ , టేకుమల్లసురేష్ ,గొర్రెరాజు, ,ఎండిఆమేర్ ,మహేష్ సిమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

### శక్తి ఫౌండేషన్ సభ్యుడు శ్రీకాంత్ రక్తదానం



మక్తల్ సెప్టెంబరు 14 (వాయిస్ టుడే) నారాయణపేట జిల్లా బాసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన అనూష అనే మహిళకు రక్తం తక్కువగా ఉందని డాక్టర్లు తెలుపగా, అనుష కుటుంబ సభ్యులు శక్తి ఫౌండేషన్ ను ఆశ్రయించగా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండలానికి చెందిన శక్తి ఫౌండేషన్ సభ్యుడు శ్రీకాంత్ స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు శక్తి ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు, శక్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివ ప్రసాద్ రెడ్డి, చందాపూర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



### కిషన్ రెడ్డిని అక్రమ అరెస్టు చేయడం అప్రజాస్వాంయం: గూడూరు

( వాయిస్ టుడే సెప్టెంబర్ :14 ) బి జె పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు & కేంద్ర మంత్రి వర్యులు శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి నిన్న ఇందిరా పార్క్ వద్ద తల పెట్టిన 24 గంటల నిరాహార దీక్షను కె సి ఆర్ ప్రభుత్వ ప్రోద్బలం తో పోలీసులు భగ్నం చేసి కిషన్ రెడ్డి నీ బి జె పి పార్టీ ఆఫీస్ కి తరలించడాన్ని నిరసిస్తూ బీబీనగర్ మండల కేంద్రం లో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి జంగా రెడ్డి ఆధ్వర్యంలో బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గూడూరు నారాయణ రెడ్డి మండల పార్టీ ఆధ్వర్యంలో కె సి ఆర్ దిష్టి బొమ్మ ను దహనం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ పాలనను తీవ్రంగా ఖండించారు.రానున్న రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలె బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బి జె పి మండల జనరల్ సెక్రటరి సుదర్శన్ , బీబీనగర్ టౌన్ ప్రెసిడెంట్ పరంకుషం, ప్రభాకర్, ఉప్పల చారి,రవి, నాశబోయిన సాయి, మెట్టు వినోద్, తిరుమణి మల్లేష్,దాసమోని వెంకటేష్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కాటం మైశయ్య , బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సింహగర్జన కరపత్రాల ఆవిష్కరణ



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలో మన్నూర్ కాపు సంఘంలో జుక్కల్ నియోజకవర్గ స్థాయి మున్నూరుకాపు సింహగర్జన గోడ ప్రతులను గురువారం మున్నూరుకాపు సంఘ నేతలు ఆవిష్కరించారు. సారంగ్ల. గంగారాం మాట్లాడుతూ... ఈనెల 21వ తేదీ గురువారం బిచ్కుంద మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఉదయం 10 గం.లకు సింహగర్జన కార్యక్రమం ఉంటుందని, ఈ గర్జన ద్వారా మున్నూరుకాపుల, ఐక్యత వర్ధిల్లాలని, మున్నూరుకాపుల సమస్యలు, పరిష్కరించాలని, తదితర మున్నూరుకాపుల డిమాండ్ల సాధన కొరకు, ఈ గర్జన కొనసాగుతుందని, జుక్కల్ నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన, మున్నూరుకాపు కులస్థులు అత్యధికంగా పాల్గొని సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కులస్తులు అధ్యక్షులు జుక్కల్ నియోజకవర్గం వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారు తదితరులు పాల్గొన్నారు.



### అంగన్వాడి ఉద్యోగులను కలిసి సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ నేతలు

**పార్టీ పేరు మార్చుకున్నరు తప్ప పేద ప్రజల బతుకులు మారలేదు**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల , సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) బంగారు తెలంగాణ పేరు చెప్పి అధికారంలోకి వచ్చి టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా పేరు మార్చి ప్రజల కష్టాలు గాలికి వదిలేశారన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, తెలంగణ వస్తె ధర్నాలు,సమ్మెలు ఉండవన్న కేసీఅర్ రాష్ట్రంలో ఉద్యోగులంతా ధర్నలు,సమ్మెలు చేసే పరిస్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సిరిసిల్ల పట్టణంలో సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులను కలిసి వారికి సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ నేతలు అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు పల్లే ప్రజలందరూ మద్దతు ప్రకటిస్తున్నరు.టిఆర్ఎస్ ప్రభుత్వం తప్ప అందరూ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్గా పేరు మార్చి అధికార పార్టీ లీడర్లు బాగుపడ్డారు కానీ రాష్ట్ర ప్రజల బతుకులు మారలేదని, తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ పదం ఉండదన్న కేసీఆర్ మాటలు ఏమైనయి ప్రజలను మోసం చేస్తున్న అధికార పార్టీని గట్టిగా నిలదిసే సమయం ఆసన్నమైంది అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పాలను గాలి కొదిల్చేస్తుండు, ఒక తల్లి పాత్రను పోషిస్తూ పిల్లల బాగోగులు చూస్తున్న అంగన్వాడి ఉద్యోగులపై కేసీఆర్ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, కేంద్ర,రాష్ట్ర రెండు ప్రభుత్వ పోటీ పడి మరీ పేద ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయి ఏ పనికైనా అంగన్వాడి ఉద్యోగులే కావాలి. కానీ కష్టంలో రాష్ట్ర ప్రభుత్వం పలుపంచు కోవడం లేదు, ఎన్నికల వచ్చినప్పుడే ఈ ప్రభుత్వం పని చేస్తాదని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కరిస్తాం. అంగన్వాడీలు చేస్తున్న సమ్మె గురించి రేవంత్ రెడ్డికి వివరించి మి సమస్యలపై పోరాడుతాం, సిరిసిల్ల పర్యటనకు వస్తున్న మంత్రి కెటిఆర్ మీరు చేస్తున్న దగ్గరికి రావాలి చర్చలు జరపాలి, మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా అంగన్వాడీలను ఇబ్బందులకు గురి చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించేది లేదుని, మెడికల్ కాలేజీ దగ్గరికే వెళ్ళి అంగన్వాడి ఉద్యోగులందరూ నిరసన తెలియజేయాలని, మీకు అండగా ఉంటాం .ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



### అంగన్వాడి నిర్వాధిక సమ్మెకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు: జీ లక్ష్మీనారాయణ

మక్తల్ సెప్టెంబరు 14 (వాయిస్ టుడే) అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ టౌన్ లో నాల్గవ రోజు నిర్వాదిక సమ్మెలో బీఎస్పీ నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేసి మాట్లాడుతూ అంగన్వాడీలు తల్లి గర్భం దాల్చిన నుండి పుట్టిన శిశు ఐదు సంవత్సరాలు దాకా అంగన్వాడీలే పర్యవేక్షణలో ఉన్న.ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు గొంతెమ్మ కోరికలు కోరలేదు, అంగన్వాడీలపై నిర్బంధం పెంచిన, సమ్మెను విచ్చిన్నం చేయాలని చూసిన న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న అంగన్వాడీలను ఏం చేయలేవు అని ఈ సందర్భంగా హెచ్చరించారు. సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవిందరాజు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు, ఎల్పర్లకు, మినీ వర్కర్లకు కనీస వేతనం 26,000 అమలు చేయాలి అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు పది లక్షలు, ఎల్పర్లకు 500000 ఇవ్వాలి అంగన్వాడి ఉద్యోగులకు రిటర్మెంట్ వయసు 60 సంవత్సరాలు విధించాలి అంగన్వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి, ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు గర్భిణీ బాలింతలకు 100 రూపాయలు పెంచాలి ప్రీ స్కూల్ పిల్లలకు 50 రూపాయలు పెంచాలి కేంద్రం పెంచినంటివేతనం వెంటనే విడుదల చేయాలి అంగన్వాడి ఉద్యోగులపై అధికారుల వేధింపులు తక్షణమే ఆపాలి లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం దాలుస్తాం.

ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా నాయకులు నరసింహ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ స యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల యశోద, డి విజయలక్ష్మి రాధిక,సుకన్య,సునీత, రామేశ్వరి,జయమ్మ, ముంతాజ్ బేగం, అంబిక, కవిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు,




### ఓటరు అవగాహన ర్యాలీ

మక్తల్ సెప్టెంబరు 14 (వాయిస్ టుడే) మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలో గురువారం గ్రామ పంచాయతి సిబ్బంది విద్యార్థులతో కలిసి ఓటరు అవగాహణ ర్యాలీ నిర్వహించారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కుకొరకై దరఖాస్తు చేసుకోవాలని కర్ని గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అక్రమ్ మాట్లాడుతూ, ఈనెల 18 తారీకు వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు ఒక ఆయుధమని అన్నారు.యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణయ్యా గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 15 సెప్టెంబరు, 2023



## కిషన్ రెడ్డి అరెస్టు నిరసనగా రాస్తారోకో

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని అంగడి బజార్ లో బిజెపి శ్రేణులు భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ మండల శాఖల ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చేపట్టిన రాష్ట్ర యువతకు,రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి విస్మరించినటువంటి దానికి 24 గంటల నిరసన దీక్షను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శాంతియుతంగా దీక్ష చేపట్టిగా కిషన్ రెడ్డి నీ బలవంతంగా దీక్ష భగ్నం చేస్తూ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రాస్తారోకో చేపట్టారు. ఇట్టి సందర్భంగా పట్టణ అధ్యక్షులు కల్లేడ ధర్మపురి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసపూరితంగా తప్పుడు హామీలను ఇస్తూ పూర్తిస్థాయిలోపల అమలుపర్చకపోవడం కెసిఆర్ యొక్క బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం పాలించేటువంటి నైతిక హక్కును కోల్పోయిందని వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి పాలన విభాగం నుండి వైదొలగాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. దళితులకు దళిత బంధు బీసీలకు బీసీ బందు అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని గృహలక్ష్మి లోపల అప్లై చేసుకున్నటువంటి ప్రతి నిరుపేదకు పథకాలను మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చఅధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి మండల ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి బొడుగం శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులు కోల శంకర్ కునారపు భూమేష్ పసుపు నూరి శ్రీనివాస్ గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్ దళిత మూర్చ అధ్యక్షుడు బన్న సంజీవ్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్యాద సత్యం కార్యదర్శులు ఏనుగు రవి భారతపు నరసయ్య బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సాయిరాజు పరశురాం నాయక్ నాయకులు సింగని సతీష్ సామల్ల సతీష్ తోకల శంకరయ్య అల్లే నర్సయ్య సీనియర్ నాయకులు మచ్చ నారాయణ కురుమ మల్లారెడ్డి ఆసరి మల్లేష్ యాదవ్ రాజకుమార్ జితేందర్ రెడ్డి రవి నరేష్ ఎల్లా గౌడ్ జిత్తు నాయక్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు



## క్షేత్ర స్థాయిలో సోయాబీన్, పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ చిద్రావర్

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పెద్ద తడగూర్ లోని గురువారం నాడు క్షేత్ర స్థాయిలో సోయాబీన్, పత్తి పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ చిద్రావర్ పరిశీలించి రైతులకు తగు సలహాలు ఇవ్వడం జరిగింది. సోయాబీన్ పంటలో ప్రధానంగా కాండపు ఈగ అధిక మొత్తం లో పంటకు హాని కలిగించి కాండం లోని పదార్థం అన్నిటినీ తిని వేయడం వలన మొక్క వడిలి పోయి చనిపోవడం జరుగుతుంది.దీని నివారణకు క్లోరోంట్రీనిప్రోల్ంలాండ క్యాలోత్రిన్ (అంప్లిగో) అనే మందును 80%ఎశ్రీ% ఎకరాకు లేదా తీయోమెత్తక్సమ్ంలాందాకయాలోత్రిన్ (అల్లిక) 100%ఎశ్రీ% ఎకరాకు పిచకారీ చేయాలని సూచించడం జరిగింది. సోయాబీన్ పంటలో కాయ కుళ్ళు తెగులు నివారణకు ప్రొపైకానాజోల్ (టిల్ట్) 200ఎకరాకు లేదా త్రిఫ్లోస్ట్రోబిన్ 200%ఎశ్రీ% ఎకరాకు పించకరి చేయాలని తెలపడం జరిగింది. పత్తి పంటలో రసం పీల్చే పురుగులయిన తామర పురుగు,పచ్చ పురుగు,తెల్ల దోమ లను గమనించడం జరిగింది. దీని నివారణకు డిఫెంతినురోన్ంఅసెతమీప్రిడ్ (హెర్కుల్స్) 200లు ఎకరాకు లేదా ఫ్లూనోకామిడీ (ఉలల)50-60లు ఎకరాకు , పూత పిందె రాలడం ను నివారించడానికి ప్లానోఫిక్స్ ఎకరాకు 50 లు పిచకారి చేయాలని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ రైతుబంధు అధ్యక్షులు జక్కు గంగారాం, రైతు సోదరులు మాధవరావు పటేల్, భూమయ్య, కారణం రాజారాం, దిలీప్, మొగ్గాజి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో రోజు కొనసాగుతున్న ఎం ఆర్ పి ఎస్ రిలే నిరాహార దిక్షలు



మక్తల్, సెప్టెంబరు 14 (వాయిస్ టుడే): నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో కొనసాగుతున్న ఎం ఆర్ పి ఎస్ రిలే నిరాహార దీక్షలు కు ముఖ్య అతిథిగా హాజరైన మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు హన్మంతు, మహాజన సోషలిస్టు పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య మాట్లాడుతూ 18నుంచి 22 వరకు జరగబోయే ప్రత్యేక ప్రస్తుత పార్లేమెంట్ సమావేశలో బి అర్ ఎస్ ఎంపీలు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు కాంగ్రెస్ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని పార్లేమెంట్ లో ఎస్సి వర్గీకరణ అంశంపై మాట్లాడాలి మాట్లాడని ఎడల మాదిగల శత్రువుగా మిగిలి పోతారు.వర్గీకరణ చేయని పక్షాన ఈ అసెంబ్లీ ఎన్నికలలో ఓడగొడుతాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బోడి తేజ మాదిగ, వెంకటేష్ మాదిగ,భీమేష్ మాదిగ,హెచ్ వెంకటేష్ మాదిగ, రాములు మాదిగ,రవి మాదిగ, అంజి మాదిగ, కే శివరాజ్ మాదిగ, జె అంజప్ప మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## 17న కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్

( వాయిస్ టుడే సెప్టెంబర్ :14 ) 17న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడ లో నిర్వహించబోయే విజయభేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ కోరారు.. హైదరాబాద్ గడ్డపై తొలిసారిగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు దేశం నలుమూలల నుండి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీడబ్ల్యూసీ సభ్యులు వస్తారని తెలిపారు.

# అత్యధిక మెడికల్ కాలేజీలున్న రాష్ట్రం తెలంగాణ

### - కామారెడ్డి చైర్ పర్సన్ దఫెదర్ శోభ రాజు



కామారెడ్డి పట్టణం, సెప్టెంబర్ 14వ (వాయిస్ టుడే): అత్యధిక మెడికల్ కాలేజీలు ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కామారెడ్డి చైర్పర్సన్ దఫెదర్ శోభరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపు ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 9 వైద్య కళాశాల ప్రారంభం అవుతున్నాయని, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ కల సాకారం అయిందని, ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ఏర్పాటులో తెలంగాణ రాష్ట్రం దేశంలోని అత్యధిక కాలేజీలు నెలకొల్పిన రాష్ట్రముగా ఉండడం తెలంగాణ రాష్ట్ర ప్రజల గర్వకారణమని, కాలేజీ లందు 85 శాతం తెలంగాణ బిడ్డలకు కేటాయించడం, ఇంతకు క్రితం లక్షలు ఖర్చు చేస్తే కానీ మెడికల్ కాలేజీలో సీటు దొరకడం ఎంతో కష్టంగా ఉండేది, కానీ ఇపుడు తెలంగాణ బిడ్డలకు ఎక్కడికక్కడే ఉచితంగా ప్రభుత్వ సీట్లు లభించే అవకాశం దక్కింది. కామారెడ్డి జిల్లా ప్రజల పక్షాన నాయకుల పక్షాన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

**రెండవ రోజు కొనసాగిన జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశం....**

ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖ ద్వారా జరిగిన పనులను వివరించారు. ఎస్సీ కార్పొరేషన్ అధికారి మాట్లాడుతూ.. దళిత బంధు రెండో విడతలో భాగంగా కామారెడ్డి జిల్లాకు నియోజకవర్గం వారిగా 1100 మంజూరు అయ్యాయని దానికి సంబంధించిన ప్రాసెస్ జరుగుతుందని వివరించారు. మహిళ శిశు సంక్షేమ స్థాయి సంఘ సమావేశం శ్రీమతి పద్మ సాయి సంఘం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించరు. ముఖ్యఅతిథిగా చైర్పర్సన్ శోభా రాజు, జిల్లా పరిషత్ హాజరు అయినారు. సమావేశం లో కామారెడ్డి జడ్పిటిసి సభ్యురాలు రమాదేవి , జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి భాగ్యలక్ష్మి , జిల్లా మహిళా సంక్షేమ అధికారి భావ్య , సిడిపిఓలు ఇతర అధికారులు పాల్గొన్నారు

చైర్పర్సన్ మాట్లాడుతూ, హాస్టల్లో పరిసరాలు, కిచెన్ షెడ్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాలు నేపథ్యంలో విద్యార్థులు డయేరియా ఇతర వైరల్ ఫీవర్ బారిన పడుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని హాస్టల్ వార్డెన్ లకు తగిన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వెనుకబడిన కులాలకు చేతి వృత్తిదారులకు వారి యొక్క జీవన ప్రమాణం పెంచడానికి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకానికి సంబంధించి కామారెడ్డి జిల్లా యందు 1083 లబ్ధిదారులకు ఆయా నియోజకవర్గాల వారీగా చెక్కల పంపిణీ జరిగిందని సభ్యులకు వివరించారు వ్యవసాయం స్థాయి సంఘ సమావేశం వైస్ చైర్మన్ జిల్లా పరిషత్ ప్రేమ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించరు. సమావేశం నందు దోమకొండ జెడ్పిటిసి సభ్యులు తిరుమల గౌడ్, రామారెడ్డి జెడ్పిటిసి సభ్యులు మోహన్ రెడ్డి , బిక్కనూరు జెడ్పిటిసి సభ్యురాలు పద్మ , జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి భాగ్యలక్ష్మి , జిల్లా అధికారులు వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ, ఉద్యానవన శాఖ, మార్కెటింగ్, అటవీ శాఖ, విద్యుత్ శాఖ మరియు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈసారి వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కోరడం వలన జిల్లా యందు సుమారు 3 లక్షల పైచిలుకబడి వరి ధాన్యం పంట సాగుతుందని, మొత్తం ఐదు లక్షల పైచిలుకు ఎకరాలలో పంట సాగు జరుగుతుందని తెలిపారు. రైతు రుణమాఫీ కామారెడ్డి జిల్లా యందు మొత్తము 184997 లబ్ధిదారుల గాను 72 900 మందికి ఇప్పటి వరకు 309.70 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందని, ఇంకను విడుదల వారీగా రుణమాఫీ జరగడం జరుగుతుందని. అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు తొందరగా నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సమావేశం నందు తీర్మానం చేశరు. కుక్క కాటుకు మరణించిన పశువులకు వెంటనే పరిహారం చెల్లించాలని కోరగా, శాఖ ద్వారా 111 పశువుల పరిహారానికి సంబంధించిన వివరాలు జిల్లా కలెక్టర్ కు సమర్పించామని అధికారులు తెలుపగా, రామ రెడ్డి మండలం లో చనిపోయిన వాటి వివరాలు శాఖ ద్వారా కలెక్టర్ గారికి వెళ్లలేదని, తక్షణమే వాటి యొక్క వివరాలు సంబంధిత శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ కు పంపి ప్రభుత్వం ద్వారా పరిహారం తొందరగా వచ్చే విధంగా చూడాలని కోరారు. గొర్ల పంపిణీ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నందు 6033 అర్హులుగా ఉన్నారని, 700 మంది ఇప్పటివరకు దీనికి సంబంధించిన డబ్బులు కట్టారని 228 మందికి పంపిణీ కార్యక్రమం జరిగిందని తెలిపారు. బాన్సువాడ అటవీశాఖ సంబంధించిన భూమి నుండి రోడ్డు పోయిందని దానికి ప్రత్యామ్నాయంగా, బిబిపేట మండలంలోని కోనాపూర్ నందు భూమి తీసుకున్నారని, అటు విశాఖ వారు తీసుకున్న భూమిలో ఫారెస్ట్ డెవలప్మెంట్ ఎందుకు చేయడం లేదని అలా అభివృద్ధి చేయని పక్షంలో అటవీ శాఖ తీసుకున్న భూమిని తిరిగి ఇచ్చేయాలని అటవీశాఖ అధికారులకు గౌరవ వైస్ చైర్మన్ గారు ప్రశ్నించారు.

సాంఘిక సంక్షేమం స్థాయి సంఘ సమావేశం రమాదేవి స్థాయి సంఘ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించరు. సమావేశానికి ముఖ్య అతిథిగా చైర్పర్సన్ జిల్లా పరిషత్ శోభ రాజు హాజరైనారు. ఈ సమావేశం లో కోఆప్షన్ సభ్యులు జిల్లా పరిషత్ సయ్యద్ మొయినుద్దీన్ , జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీమతి భాగ్యలక్ష్మి , బీసీ కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్, సోషల్ వెల్ఫేర్, గురుకుల సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



## అండర్ బ్రిడ్జి ప్రమాద మృతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అసంపూర్తిగా వున్నా బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ప్రమాదాలు నివారించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా

కొత్తగూడెం/సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) : పట్టణ నడిబొడ్డులోని అండర్ బ్రిడ్జి మూల మలుపువద్ద బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో మృతిచెందిన ఎదులాపురం శ్రీనివాస్, స్టెల్లా మేరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించిన మృతదేహాలను గురువారం అయన సందర్శించి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చపాతి, కర్రీపాయింట్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న శ్రీనివాస్, వర్కర్ స్టెల్లామేరి మృతిచెందడం బాధాకరమన్నారు. మృతి చెందిన చిరువ్యాపారి, వర్కర్కు ప్రభుత్వం ద్వారా రూ.25లక్షల పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. అండర్ బ్రిడ్జి వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాల్వంచ నుంచి ఖమ్మం రోడ్డును కలిపే బైపాస్ రోడ్డు నిర్మాణం నిలిచిపోవడం వల్లే భారీ వాహనదారులు పట్టణ వినియోగించుకుంటున్నారని, దీని వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. తక్షణమే బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు. మృతదేహాలను సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు వై.శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, నాగయ్య, బాజాజు రవి తదితరులు ఉన్నారు.

## అందరికి విద్య, వైద్యం అందించాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం

మెడికల్ కళాశాల ప్రారంభించుకోవడం శుభ పరిణామం: చల్మెడ లక్ష్మీ నరసింహారావు



వేములవాడ, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కళాశాలను సీఎం కేసీఆర్ వర్చువల్ గా, మంత్రి కేటీఆర్ చేతులమీదుగా శుక్రవారం రోజున సిరిసిల్లలో ప్రారంభించబోయే మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకలతో పాటు సామాన్య ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో 5 మెడికల్ కళాశాలలు, 850 సీట్లు ఉంటే రాష్ట్రం సాధించుకున్న పదేళ్ళలో 27 కొత్త మెడికల్ కళాశాలలు కేంద్ర ప్రభుత్వ ఈఎస్ఐ ఆసుపత్రి, ఇతర రాష్ట్రాల సీట్లతో కలిపి మొత్తం 3840 సీట్లు అందుబాటులోకి వచ్చాయి రాబోయే రోజుల్లో హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా రాష్ట్రంలోని గడపగడపకు ఒక డాక్టర్ తయారయ్యే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల అనుమతిచ్చిన మెడికల్ కళాశాలల్లో 43శాతం తెలంగాణ రాష్ట్రానివే కావడం గర్వ కారణమని, ప్రయివేటు కళాశాలల్లోను 85శాతం కన్వీనర్ కోటా సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కేటాయించడం సువర్ణ అవకాశంగా భావిస్తున్నామని, శుక్రవారం సిరిసిల్లలో జరిగే మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం పురస్కరించుకుని గురువారం వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, నియోజకవర్గంలోని ఇతర ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూ మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం విజయవంతం చేద్దామని భారీ సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని చల్మడ అన్నారు.

# అంగన్ వాడి కేంద్రల తాళాలు పగలగొట్టడం అన్యాయం

### నాలుగవ రోజుకు చేరిన సమ్మె



రాయికల్ (వాయిస్టుడే): అంగన్వాడీలను ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను సుప్రీంకోర్టు ఆదేశాలను సారం పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలి గ్రాడ్యువిటి చెల్లించి కనీసం నెలకు జీతం 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు, హెల్పరులకు 5 లక్షలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామంలో ఓటర్లు సర్వే బాత్రూం సర్వే ల పేర్ల తో మీటింగులు పెడుతూ ఇతర పనులకు అంగన్వాడీలను పరిమితం చేస్తూ విద్యార్థులకు చదువు చెప్పే సమయంలో ఇవ్వకుండా చూస్తున్నారని ఒకవేళ విద్యార్థుల హాజరు శాతం తగ్గితే విద్యార్థులు ఎందుకు రావడం లేదంటూ తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆన్లైన్ మాధ్యమాలలో సమాచారాన్ని పొందుపరచుట కష్టంగా మారిందని వెబ్సైట్ లు పనితీరు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం ప్రభుత్వం టి ఎ.డిఎ లు కూడా ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మా న్యాయమైన డిమాండ్ లు నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. అన్యాయం గా అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి ఇతరులకు భాద్యతలు అప్పగించి మా ఉపాధిని కొల్ల గొట్టలని ప్రయత్నం చేస్తున్నారని ప్రజలైన బాలింతలు అయిన వారికి నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించడం జరిగింది అని మాసేవలను ప్రభుత్వం గుర్తించక పోవడం అన్యాయం అని మా న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం ఇకనైనా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చెరుకు పార్వతమ్మ, రోజా, లావణ్య, రమాదేవి, పద్మ, రాధ, రమ, రాజేశ్వరి ఉమాదేవి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.